ప్రతి అక్షరం ప్రజాహితం
RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com
నేటి ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
సంపుటి - 02 సంచిక -252 పేజీలు - 08 వెల - 04/- బుధవారం 16 జులై 2025



# భూసేకరణ అడ్డుకోండి

## జగన్‌ను కలిసిన కరేడు గ్రామ రైతులు..

### కరేడు భూముల్లో సోలార్ పరిశ్రమ

### ఇటీవలే భూసేకరణకు నోటిఫికేషన్ జారీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్న రైతులు

అమరావతి,**జూలై 15 ఆంధ్ర ప్రగతి**
నెల్లూరు జిల్లా ఉలవపాడు మండలం కరేడు గ్రామంలో తమ సారవంతమైన భూములను ఇండోసోల్ ప్రైవేట్ లిమిటెడ్‌కు కేటాయించడాన్ని నిరసిస్తూ ఆందోళన చేస్తున్న రైతులు మంగళవారం నాడు మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్‌ను కలిశారు. సస్యశ్యామలంగా, సుభిక్షంగా ఉండే తమ సంట భూములను సోలార్ పరిశ్రమకు ఇవ్వకుండా నిలుపుదల చేయాలని కోరుతూ జగన్‌కు వినతిపత్రం అందజేశారు.రైతుల సమస్యలను సావధానంగా విన్న జగన్, అన్నదాతలకు వైసీపీ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వారి తరఫున ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి, భూముల పరిరక్షణకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. జగన్ ఇచ్చిన హామీతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. మిగతాది 2లో...



# పీవీ ఆర్థిక సంస్కరణలు చారిత్రాత్మకం

## :హిందీ మనం ఎందుకు నేర్చుకోవాలంటున్నారు...

### మరి పీవీ 17 భాషలు నేర్చుకుని గొప్పవాడు కాలేదా?: సీఎం చంద్రబాబు

### ఢిల్లీ పీవీ నరసింహారావు సంస్మరణలో ఏపీ సీఎం చంద్రబాబు

న్యూఢిల్లీ,,**జూలై 15 ఆంధ్ర ప్రగతి**
మాజీ ప్రధాని పీవీ నరసింహారావు గొప్ప రాజనీతిజ్ఞుడని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. పివి తీసుకుని వచ్చిన ఆర్థిక సంస్కరణలు దేశానికి గేమ్ ఛేంజార్‌గా ఆర్థికరంగానికి ఊతంగా నిలిచాయని అన్నారు. దేశానికి అనేక రంగాల్లో పీవీ నరసింహారావు సేవలందించారు. ఆర్థిక సంస్కరణలు అంటే గుర్తొచ్చేది పివియేనని అన్నారు. లైసెన్స్‌రాజ్ నిబంధనల నుంచి దేశాన్ని బయటకు తెచ్చారు. 1990ల్లో దేశ ఆర్థిక వ్యవస్థ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంది. సరైన విధానాలు లేక అస్తవ్యస్తంగా ఉండేది. ఆ సమయంలో పీవీ దూరదృష్టితో ఆర్థిక విధానాలను అమలు చేశారు. ఆయన ప్రధాని అయ్యాక దేశ ఆర్థిక సంస్కరణలు కొత్తరూపు సంతరించుకుని గేమ్ ఛేంజర్‌గా మారాయి. పీవీ నరసింహారావు కృషితోనే ఐటీ విప్లవం వచ్చిందని చంద్రబాబు అన్నారు. ఉమ్మడి ఏపీ అభివృద్ధిలో ఆయన పాత్ర ఎంతో ఉందని చెప్పారు. 17 భాషలు నేర్చుకున్న పీవీ.. ప్రధాని, కేంద్రమంత్రి, సీఎంగా సేవలందించారని గుర్తుచేశారు.
మిగతాది 2లో...



# విద్యార్థుల మరణాలకు రేవంత్ బాధ్యత వహించాలి: కేటీఆర్

ఫుడ్ పాయిజనింగ్ కారణంగా వందకు పైగా విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారన్న కేటీఆర్

రేవంత్ ఒక్క సమీక్ష కూడా నిర్వహించలేదని విమర్శ


2లో

# అమిత్ షాతో భేటీ

## ఢిల్లీలో కేంద్ర హెూంమంత్రి అమిత్ షాను కలిసిన ఏపీ సీఎం చంద్రబాబు

### ఏపీకి మరింత ఆర్థిక సాయం అందించాలని విజ్ఞప్తి

ఢిల్లీ:,**జూలై 15 ఆంధ్ర ప్రగతి**ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీలో కేంద్ర హెూంమంత్రి అమిత్ షాతో సమావేశమయ్యారు. ఈ భేటీలో రాష్ట్రానికి మరింత ఆర్థిక సహాయం అందించాలని చంద్రబాబు కేంద్రాన్ని కోరారు. రాష్ట్రం ఇంకా తీవ్ర ఆర్థిక వనరుల కొరతను ఎదుర్కొంటున్నందున, ఆర్థిక వ్యవస్థను తిరిగి గాడిన పెట్టడానికి కేంద్రం సహాయం అవసరమని ఆయన అమిత్ షాకు వివరించారు. ఈ భేటీ సందర్భంగా, చంద్రబాబు వివిధ ప్రాజెక్టులు మరియు అభివృద్ధి కార్యక్రమాలకు ఆర్థిక సహాయం ఆవశ్యకతను వివరించారు. రాష్ట్ర విభజన కారణంగా ఆంధ్రప్రదేశ్ ఎదుర్కొన్న ఆర్థిక నష్టాలను పరిగణనలోకి తీసుకోవాలని 16వ ఆర్థిక సంఘాన్ని కూడా ఆయన అభ్యర్థించారు. మిగతాది 2లో...




2లో

# భిన్నత్వంలో ఏకత్వమే మన విధానం

జాతీయ సమగ్రత, భాషా సామరస్యం ముఖ్యం

పవన్ హిందీ భాషా వ్యాఖ్యలపై జనసేన వివరణ

# బల్క్ డ్రగ్స్ రాజధానిగా హైదరాబాద్

### జీనోమ్ వ్యాలీలోని పరిశ్రమలు తెలంగాణకు గుర్తింపు తెచ్చాయన్న ముఖ్యమంత్రి

### దేశంలోని వ్యాక్సిన్లలో 33 శాతం జీనోమ్ వ్యాలీ నుంచే ఉత్పత్తి చేస్తున్నామని వెల్లడి

### ఇక్కడి వ్యాక్సిన్లను ప్రపంచ దేశాలకు సరఫరా చేశామన్న రేవంత్ రెడ్డి

హైదరాబాద్,,**జూలై 15 ఆంధ్ర ప్రగతి**
ప్రపంచ బల్క్ డ్రగ్స్ రాజధానిగా హైదరాబాద్ రూపుదిద్దుకుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. జీనోమ్ వ్యాలీలోని పరిశ్రమలు తెలంగాణకే గుర్తింపును తీసుకొచ్చాయి. దేశంలోని వ్యాక్సిన్ల ఉత్పత్తిలో 33 శాతం కేవలం జీనోమ్ వ్యాలీ నుంచే ఉత్పత్తి చేస్తున్నాం. ప్రపంచాన్ని కోవిడ్ భయపెడుతున్న సమయంలో ఇక్కడి నుంచే వ్యాక్సిన్లు తయారు చేశాం. మిగతాది 2లో...



# యువత, పరిశ్రమలను అనుసంధానించేలా 'నైపుణ్యం పోర్టల్'

### 'నైపుణ్యం పోర్టల్' ను సెప్టెంబర్ 1న ప్రారంభించేందుకు చర్యలు చేపట్టండి: నారా లోకేశ్



అమరావతి,**జూలై 15 ఆంధ్ర ప్రగతి**
యువత, పరిశ్రమలను అనుసంధానించేలా కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్న 'నైపుణ్యం పోర్టల్' ను ఆగష్టు నాటికి పూర్తిచేసి సెప్టెంబర్ 1న ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో నైపుణ్యాభివృద్ధి శాఖ అధికారులతో మంత్రి సమీక్షించారు.
మిగతాది 2లో...

# వైకాపా ఎంపి మిథున్ రెడ్డికి షాక్

ముందస్తు బెయిల్ పిటిషన్ తిరస్కరణ



2లో

# ముగిసిన శుభాంశు రోదసీయాత్ర

### క్షేమంగా భూమ్మీదకు చేరుకున్న భారత వ్యోమగామి

### ప్రధాని మోడీ తదితరుల శుభాకాంక్షలు

కాలిఫోర్నియా,**జూలై 15 ఆంధ్ర ప్రగతి**భారత వ్యోమగామి శుభాంశు శుక్లా రోదసీయాత్ర ముసిగింది. ఆయన తిరగి క్షేమంగా భూమ్మీదకు చేరుకున్నారు. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా అంతరిక్ష పరిశోధన కేంద్రం ఐఎస్ఎస్‌కి వెళ్లిన భారత వ్యోమగామి శుభాంశు శుక్లా తిరిగి భూమిపైకి చేరుకున్నారు. అంతరిక్షంలో ఆయన 18 రోజులు గడిపారు. 2లో



# భారత్‌లో టెస్లా

ముంబైలో తొలి షోరూమ్ ప్రారంభం

-ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సిఎం ఫడ్నవీస్


2లో

# భూసేకరణ అడ్డుకోండి

(మొదటి పేజీ తరువాయి)

కరేడు గ్రామ రైతులు గత కొంతకాలంగా తమ భూములను ఇండోసోల్ పరిశ్రమకు కేటాయించడంపై నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవలే భూసేకరణ నోటిఫికేషన్ ఇవ్వడంతో వారు భగ్గుమన్నారు. అప్పటినుంచి వివిధ రూపాల్లో నిరసనలు తెలియజేస్తున్నారు. ఈ క్రమంలోనే వారు జగన్ ను కలిశారు. జగన్ ను కలిసిన సమయంలో రైతుల వెంట కందుకూరు అసెంబ్లీ స్థానం వైసీపీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్, ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు కూడా ఉన్నారు.

ఈ సందర్భంగా బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడారు. "రెండు మూడు నెలలుగా ఈ భూముల గురించి రైతులు పోరాడుతున్నారు. ఏడాదికి రెండు పంటలు పండే భూములు వారి నుంచి లాక్కునే ప్రయత్నం జరుగుతుంది. రైతులు తమ గోడు జగన్ గారిని కలిసి చెప్పుకున్నారు. ఇండోసోల్ కంపెనీకి మా ప్రభుత్వ హయాంలో మరో చోట భూములు కేటాయించాం. కానీ మేం కేటాయించిన చోట కాకుండా, ఇండోసోల్ కంపెనీకి ఈ కూటమి ప్రభుత్వం కరేడు వద్ద భూములు కేటాయించింది. దీనిని మేం వ్యతిరేకిస్తాం అని జగన్ గారు చెప్పారు. ఇది అన్యాయమన్నారు. రైతులను ఇబ్బంది పెట్టడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. సారవంతమైన భూములు రైతులకే చెందాలి కానీ, ఇలాంటి భూములు ఇవ్వకూడదన్నారు. సాగుకు నిరుపయోగం అయిన భూములు ఇస్తే ఎలాంటి అభ్యంతరం లేదని జగన్ గారు చెప్పారు" అని వివరించారు.

# ముగిసిన శుభాంశు రోదసీయాత్ర

(మొదటి పేజీ తరువాయి)

మానవాళికి ఉపయోగపడే ప్రయోగాలు చేశారు. అనంతరం డ్రాగన్ క్యాప్సూల్లో కాలిఫోర్నియా సమీపంలోని సముద్ర జలాలలో మంగళవారం మధ్యాహ్నం 3.01 గంటలకు సురక్షితంగా దిగారు. భూమికి తిరిగి రావడం సంతోషంగా ఉందని యాక్సియం-4 కమాండర్ పెగ్గీ విట్సన్ తెలిపారు.అంతరిక్ష పరిశోధన కేంద్రంలో అడుగుపెట్టిన తొలి భారతీయుడిగా శుభాంశు శుక్లా రికార్డు సృష్టించారు. కాగా, భూమిపైకి చేరుకున్న ఈ వ్యోమగాయుల బృందాన్ని ఏడు రోజుల పాటు క్వారెంటైన్లో ఉంచనున్నట్లు స్పేస్ ఎక్స్ అధికారులు తెలిపారు. శుభాంశు శుక్లా బృందం భూమికి సురక్షితంగా చేరుకోవడంపై ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఐఎస్ఎస్ను సందర్శించిన తొలి భారతీయ వ్యోమగామిగా చరిత్ర సృష్టించిన శుభాంశు.. పట్టుదల, అంకితభావం, సాహస చర్యల ద్వారా కోట్లాది మందికి స్ఫూర్తిగా నిలిచారని ఎక్స్ వేదికగా కొనియాడారు. ఇది మన సొంత మానవ సహిత అంతరిక్ష ప్రయోగం గగన్యాన్కు దిక్సూచిగా నిలుస్తుందన్నారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో పలు పరిశోధనలు చేపట్టిన యాక్సియం-4 మిషన్ బృందం.. స్పేస్ఎక్స్కు చెందిన క్రూ డ్రాగన్ గ్రేస్ వ్యోమనౌకలో సోమవారం బయలుదేరింది. భారత వ్యోమగామి శుభాంశు శుక్లాతో పాటు పెగ్గీ విట్సన్, స్లావోస్జ్ ఉజ్నాన్స్కీ-విస్నియెస్కీ, టిబర్ కపులు ఈ బృందంలో ఉన్న సంగతి తెలిసిందే.ఇకపోతే శుభాంశు శుక్లా తిరిగి భూమికి చేరుకోవడంపై సర్వత్ర హర్షం వ్యక్తం అవుతోంది. ఆయన తిరిగి భూమికి వచ్చిన సందర్భంగా స్వస్థలం లక్నోలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఆయన తల్లిదండ్రులు భావోద్వేగంతో కన్నీళ్లు పెట్టుకున్నారు.

# వైకాపా ఎంపి మిథున్ రెడ్డికి షాక్

## ముందస్తు బెయిల్ పిటిషన్ తిరస్కరణ

**అమరావతి,,జూలై 15 ఆంధ్ర ప్రగతి** మద్యం కేసులో వైకాపా ఎంపీ మిథున్రెడ్డికి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఆయన దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఈ కేసులో మిథున్రెడ్డి ఏ4 నిందితుడిగా ఉన్నారు. రాష్ట్రంలో మద్యం ఆర్డర్లు, సరఫరా వ్యవస్థ గతంలో ఆన్లైన్ పద్ధతి ద్వారా పారదర్శకంగా ఉండేదని, వైకాపా ప్రభుత్వ హయాంలో దానిని మాన్యువల్ విధానంలోకి తీసుకురావడంలో ఆ పార్టీ ఎంపీ మిథున్రెడ్డి కీలక పాత్ర పోషించారని సీఐడీ తెలిపింది. తనను పోలీసులు అరెస్ట్ చేయకుండా ఉండేందుకు ముందస్తు బెయిల్ కోసం మిథున్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. అయితే, ఆ పిటిషన్ పై కీలక నిర్ణయం తీసుకున్న ధర్మాసనం.. మిథున్ రెడ్డి బెయిల్ పిటిషన్ ను డిస్మిస్ చేసింది. మద్యం కుంభకోణం విచారణ కీలక దశలో ఉన్నందున ఇప్పుడు బెయిల్ ఇవ్వడం సాధ్యం కాదని స్పష్టం చేసింది. దీంతో త్వరలో ఈ కేసులో మిథున్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేసే అవకాశం ఉన్నట్లు- తెలుస్తోంది.

-------

# భిన్నత్వంలో ఏకత్వమే మన విధానం

## జాతీయ సమగ్రత, భాషా సామరస్యం ముఖ్యం

## పవన్ హిందీ భాషా వ్యాఖ్యలపై జనసేన వివరణ

**అమరావతి,,జూలై 15 ఆంధ్ర ప్రగతి** భిన్నత్వంలో ఏకత్వం, జాతీయ సమగ్రత, భాషా సామరస్యంపై జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆలోచన విధానమని జనసేన స్పష్టం చేసింది..హైదరాబాద్లో నిర్వహించిన రాజ్యభాష విభాగం స్వర్ణోత్సవ వేడుకల్లో జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి.. అయితే, దీనిపై జనసేన పార్టీ స్పందించింది.. మాతృభాషకు ప్రథమ ప్రాధాన్యత.. సమాజంలో మన గుర్తింపుకు మూలం మాతృభాషే అని స్పష్టం చేసింది జనసేన. బాల్యంలో విద్యాభ్యాసానికి, మన సంస్కృతులను కాపాడుకోవడానికి మాతృభాష తప్పనిసరిగా ఉండాలన్నది పవన్ అభిప్రాయమని తెలిపింది. బహుభాషా ప్రావీణ్యం జీవితంలో ఎదిగేందుకు ఒక సాధనం అని పేర్కొన్నారు.. అది జ్ఞానాన్ని అందించడమే కాకుండా, భిన్న సంస్కృతుల ప్రజలతో మమేకం అయ్యేందుకు, అవకాశాలను మెరుగుపరచేందుకు తోడ్పడుతుందని పేర్కొంది. అన్ని భాషలను గౌరవించాలి.. ఏ భాషను బలవంతంగా రుద్దవద్దని పవన్ కల్యాణ్ అన్నారని జనసేన స్పష్టం చేసింది. ప్రతీ భాషకు సముచిత గౌరవం ఇవ్వటం కనీస బాధ్యత. భాషను గౌరవిస్తూ, అది ప్రజలను కలిపే వారధిగా పనిచేస్తుందని పార్టీ స్పష్టం చేసింది. భాషను బలవంతంగా రుద్దితే అది ప్రజలను విడదీస్తుందన్న అభిప్రాయాన్ని వెల్లడించింది. హిందీని బలవంతంగా రుద్దడం లేదు.. కానీ, హిందీ వల్ల ప్రయోజనాలు అనేకం అని తెలిపింది. హిందీ భాషను ఖచ్చితంగా నేర్చుకోవాలనే విధానానికి పవన్ కల్యాణ్ ఎప్పుడూ వ్యతిరేకమే. అయితే, ఉద్యోగ అవకాశాల కోసం, విభిన్న ప్రాంతాల ప్రజలతో మమేకం అయ్యేందుకు హిందీని నేర్చుకోవడం వల్ల ఫలితాలే తప్ప నష్టం ఏమీ లేదని పార్టీ పేర్కొంది. భిన్నత్వంలో ఏకత్వమే భారతదేశ అస్తిత్వం. భాషా వైవిధ్యాన్ని అర్థం చేసుకోవడం ద్వారా భారతదేశం మరింత సమగ్రాభివృద్ధిని సాధించగలదని, ఫెడరల్ స్ఫూర్తిని కాపాడగలదని పవన్ కల్యాణ్ అభిప్రాయం అని జనసేన తెలిపింది..

# యువత, పరిశ్రమలను

## అనుసంధానించేలా 'నైపుణ్యం పోర్టల్'

(మొదటి పేజీ తరువాయి)

డిస్ట్రిక్ట్ ఎంప్లాయింట్ ఆఫీసర్ ను డిస్ట్రిక్ట్ ఎంప్లాయిమెంట్ అండ్ స్కిల్ ఆఫీసర్ గా మార్చి.. వారి ఆధ్వర్యంలో జాబ్ మేళాలు, నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ప్రతి నియోజకవర్గంలో 3 నెలలకు ఒకసారి జాబ్ మేళాలు నిర్వహిస్తున్న తీరును అధికారులు మంత్రికి వివరించారు. నైపుణ్య శిక్షణ ద్వారా విదేశాల్లో మెరుగైన ఉపాధి అవకాశాలను ఓంక్యాప్ ద్వారా కల్పించాలని ఈ సందర్భంగా మంత్రి ఆదేశించారు.

అదేవిధంగా ఉపాధి కోసం విదేశాలకు వెళ్తున్న వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వారికి తగిన సహాయక మార్గదర్శకాలను రూపొందించాలని ఆదేశించారు. వారికి ఏమైనా ఇబ్బందులు తలెత్తితే హెల్ప్ లైన్ నెంబర్ 0863-2340678, లేదా వాట్సాప్ నెంబర్ 8500027678 ను సంప్రదించాలని సూచించారు. ఇటీవల థాయ్ లాండ్ లో ఉద్యోగాల పేరుతో ఏజెన్సీల చేతిలో మోసపోయిన వారిని ఓంక్యాప్, ఎన్ఆర్ టి ద్వారా స్వదేశానికి రప్పించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

ఈ సమావేశంలో నైపుణ్యాభివృద్ధి, శిక్షణ విభాగం కార్యదర్శి కోన శశిధర్, ఏపీ స్కిల్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ ఎండీ, సీఈవో జి.గణేశ్ కుమార్, కాలేజి ఎడ్యుకేషన్ డైరెక్టర్ నారాయణ భరత్ గుప్తా, ఇంటర్నేషనల్ స్కిల్లింగ్ అండ్ మొబిలిటీ అడ్వైజర్ సీత శర్మ, ఏపీఎస్ఎస్ డీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.రఘు తదితరులు పాల్గొన్నారు.

# భారత్‌లో అడుగుపెట్టిన టెస్లా

## ముంబైలో తొలి షోరూమ్ ప్రారంభం -ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సిఎం ఫడ్నవీస్





ముంబై,,**జూలై 15 ఆంధ్ర ప్రగతి**

టెస్లీ కార్లు ఇక భారత రోడ్లపై పరుగెట్టనున్నాయి. ఎంతోకాలంగా అభిమానులు ఎదురు చూస్తున్న ఘడియ వచ్చింది. అమెరికాకు చెందిన ఎలక్ట్రిక్ కార్ల తయారీ సంస్థ టెస్లా భారత మార్కెట్లోకి ప్రవేశించింది. ముంబయిలో తొలి షోరూంను మంగళవారం ప్రారంభించింది. బాంద్రా కుర్లా కాంప్లెక్స్లోని మార్కర్ మ్యాక్సిటీ మాల్లో దానిని తెరిచింది. ఈ షోరూం ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ హాజరయ్యారు. భారత్లో తొలిగా ముంబైలో అడుగుపెట్టిన ఈ సంస్థకు ఘనంగా స్వాగతం చెప్పారు. షోరూం ప్రారంభోత్సవం సందర్భంగా సీఎం దేవేంద్ర ఫడణవీస్ మాట్లాడుతూ టెస్లా సరైన రాష్ట్రం, నగరాన్ని ఎంచుకుంది. ఈ కంపెనీ కార్ల డిజైన్, ఇన్నోవేషన్పై ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి ఉంటుంది. 2015లో అమెరికా పర్యటనకు వెళ్లినప్పుడు తొలిసారి టెస్లా కారులో తిరిగానని ఫడణవీస్ అన్నారు. టెస్లా దీర్ఘకాలిక ప్రణాళికల గురించి ఎన్నో ఊహాగానాలు వినిపిస్తున్నప్పటికీ.. ప్రస్తుతానికి స్థానికంగా దీని తయారీపై ఎలాంటి ప్రకటనా వెలువడలేదు.భారత్లో ఈ ఎలక్ట్రిక్ కార్ల తయారీకి సంబంధించిన భవిష్యత్ ప్రణాళికలపై ఆశాభావం వ్యక్తంచేశారు. ఈసందర్భంగా 'మోడల్ వై' కారును సంస్థ ఆవిష్కరించింది. తొలుత 'మోడల్ వై' ఈవీలను -టె-స్లా భారత్ మార్కెట్లో విక్రయించనుంది. ఇక్కడ ఆర్డబ్ల్యూడీ వెర్షన్ (బేస్) 'మోడల్ వై' ఆన్రోడ్ ధర రూ.61.07 లక్షలుగా నిర్ణయించింది. లాంగ్రేంజ్ వెర్షన్ ధర రూ.69.15లక్షలుగా ఉంది. బేస్ మోడల్ ధర అమెరికాలో 44,990 డాలర్లు (రూ.38.63 లక్షలు), చైనాలో 2,63,500 యువాన్లు (రూ.31.57లక్షలు) జర్మనీలో 45,970 యూరోలు (రూ.46.09లక్షలు)గా ఉంది. దిగుమతి సుంకాలు, రవాణా ఖర్చుల కారణంగా భారత్లో దీని ధర ఎక్కువగా ఉంది. కొన్నిరోజుల క్రితం భారత రోడ్లపై 'మోడల్ వై' ను పరీక్షించిన సంగతి తెలిసిందే. ముంబయి-పుణే జాతీయరహదారిపై ఈ వాహనం దర్శనమివ్వడం చూపరులను ఆకర్షించింది. ఇది పూర్తిగా అప్డేట్ అయిన మోడల్ కారుగా నిపుణులు గుర్తించారు. దీని కోడ్నేమ్ జునిపెర్. అడ్వాన్స్డు వర్షన్ను అమెరికా, కెనడా మార్కెట్లలో వీటిని విక్రయిస్తున్నారు. దీని సీ షేప్లోని ఎల్ఈడీ లైట్లు-, ట్విన్ స్పోక్ అలాయ్ వీల్స్, -టె-స్లా ప్రత్యేకతను తెలిపే గ్లాస్ రూఫ్ ఉన్నాయి. ఇది భారత్లో ఆరు రంగుల్లో లభించవచ్చని భావిస్తున్నారు.

ప్రపంచవ్యాప్తంగా మోడల్ వై కారు ఆల్వీల్ డ్రైవ్గా లభిస్తోంది. వీటిల్లో లాంగ్ రేంజ్ బ్యాటరీ ప్రత్యేకత. ఒక్కసారి ఛార్జి చేస్తే 500-600 కిలోమీటర్ల వరకు ప్రయాణించవచ్చు. కేవలం 4.6 సెకన్లలో గంటకు 0-96 కిలోమీటర్ల వేగాన్ని అందుకొంటుంది. అత్యధికంగా గంటకు 200 కి.మీ. వేగంతో ప్రయాణించగలదు. దీనిలో భారీ 15.4 అంగుళాల టచ్స్క్రీన్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ను అమర్చారు. వెనక సీట్లలోని ప్యాసింజర్ల కోసం 8 అంగుళాల ప్రత్యేకమైన స్క్రీన్ కూడా ఉంటు-ంది. అడాస్ ఫీచర్లు, వైర్లెస్ ఫోన్ ఛార్జింగ్ వంటి హంగులు ఇందులో కస్టమర్లకు లభించనున్నాయి.

# విద్యార్థుల మరణాలకు రేవంత్ బాధ్యత వహించాలి: కేటీఆర్

## ఫుడ్ పాయిజనింగ్ కారణంగా వందకు పైగా విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారన్న కేటీఆర్

## రేవంత్ ఒక్క సమీక్ష కూడా నిర్వహించలేదని విమర్శ

**,జూలై 15 ఆంధ్ర ప్రగతి**

రాష్ట్రంలో విద్యార్థుల ఫుడ్ పాయిజనింగ్ ఘటనలకు సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి విమర్శలు గుప్పించారు. ఈ ఘటనలకు, విద్యార్థుల మరణాలకు రేవంత్ పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఏడాది కాలంలో వేలాది మంది విద్యార్థులు ఫుడ్ పాయిజనింగ్ తో అనారోగ్యం పాలయ్యారని, వందకు పైగా విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాశాఖ కూడా ఆయన చేతిలోనే ఉన్నప్పటికీ ఇంతవరకు ఒక్క సమీక్ష కూడా నిర్వహించలేదని విమర్శించారు.

కనీసం ఒక తండ్రిగానైనా రేవంత్ స్పందించాలని... పిల్లలు కలిగిన ఒక తండ్రిగా కోరుతున్నానని కేటీఆర్ అన్నారు. మీ పిల్లలకు విషం కలిపిన ఆహారాన్ని ప్రభుత్వం పెడితే మీరు ఊరుకుంటారా? అని ప్రశ్నించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి సరైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ తీరును ప్రజలు గమనిస్తున్నారని... తగిన సమయంలో తీర్పు ఇస్తారని చెప్పారు.

# బల్క్ డ్రగ్స్ రాజధానిగా హైదరాబాద్

ప్రపంచ దేశాలకు సరఫరా చేయగలిగామని సీఎం అన్నారు. శామీర్పేట జీనోమ్వ్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి పర్యటించారు. ఐకోర్ బయోలాజిక్స్ పరిశ్రమ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. మంగళవారం ఐకార్ బయోలజిక్స్ కొత్త యూనిట్ కు సిఎం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. దేశంలోనే 33 శాతం వ్యాక్సిన్స్ , బల్క్ డ్రగ్స్లో 43 శాతం ఇక్కడి నుంచే ఉత్పత్తి అవుతున్నాయని నొక్కిచెప్పారు. కోవిడ్ సమయంలో జీనోమ్ వ్యాలీ నుంచే ప్రపంచ దేశాలకు వ్యాక్సిన్ను ఎగుమతి చేసిన ఘనత ఇక్కడి పారిశ్రామికవేత్తలదని సీఎం రేవంత్రెడ్డి ఉద్ఘాటించారు.ప్రభుత్వాలు మారినా పారిశ్రామిక విధానాన్ని ముందుకు తీసుకెళ్లే విధంగానే ప్రభుత్వాల నిర్ణయాలు ఉన్నాయని సీఎం రేవంత్రెడ్డి చెప్పుకొచ్చారు. తమ ప్రభుత్వం మరింత సరళమైన విధానాలతో ముందుకెళ్తుందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో హైదరాబాద్ డేటా సిటీగా మారనుందని ఉద్ఘాటించారు. తాము అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు రూ. 3లక్షల 28 వేల కోట్లు పెట్టుబడులు సాధించామని స్పష్టం చేశారు. ప్రపంచ దేశాలతో పోటీ- పడాలని, అధునాతన విధానాలను తీసుకురావాలని ప్రయత్నిస్తున్నామని చెప్పుకొచ్చారు. రాబోయే పదేళ్లలో తెలంగాణను వన్ ట్రిలియన్ ఎకానమీగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని నొక్కిచెప్పారు. ఇందుకు జీనోమ్ వ్యాలీ పారిశ్రామికవేత్తల సహకారం ఉండాలని సీఎం రేవంత్రెడ్డి కోరారు.అంతకుముందు మంత్రి శ్రీధర్బాబు మాట్లాడుతూ.. జీనోమ్వ్యాలీ ఆసియా ఖండంలోనే ప్రత్యేకమైందిగా గుర్తింపు పొందిదన్నారు. జీవ శాస్త్రాల అభివృద్ధికి అవసరమైన ఎకో సిస్టమ్ హైదరాబాద్లో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్బాబు, వివేక్, ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు.

# పీవీ ఆర్థిక సంస్కరణలు చారిత్రాత్మకం

17 భాషలు నేర్చుకున్న పీవీ.. ప్రధాని, కేంద్రమంత్రి, సీఎంగా సేవలందించారని గుర్తుచేశారు. ఢిల్లీలో నిర్వహించిన లెక్చర్ సిరీస్ ఆరో ఎడిషన్ కార్యక్రమానికి సీఎం హాజరయ్యారు. 'లైఫ్ అండ్ లెగసీ ఆఫ్ పీవీ' అంశంపై ఆయన మాట్లాడారు. మైనారిటీ-ప్రభుత్వంలోనూ పీవీ చాలా లౌక్యంగా వ్యవహరించారు. పీవీ తెచ్చిన సంస్కరణలను వాజ్పేయీ కొనసాగించారు. వాజ్పేయీ హయాంలో హైవేలు, విమానాశ్రయాలు, పోర్టులు వచ్చాయి. 2014లో మోదీ ప్రధాని అయిన తర్వాత ఆయన కూడా అనేక సంస్కరణలు తీసుకొచ్చారు. మోదీ హయాంలో భారత్ పేరు ప్రపంచవ్యాప్తంగా మార్మోగుతోంది. అనేక దేశాలతో ఆయన మంచి సంబంధాలు కొనసాగిస్తున్నారు. సబ్కా సాథ్.. సబ్కా వికాస్.. సబ్కా విశ్వాస్ పేరుతో ముందుకెళ్తున్నాం అని చంద్రబాబు అన్నారు. నేను చాలా అదృష్టవంతుడిని.. మాజీ ప్రధాని పీవీ నరసింహారావుతో కలిసి పనిచేసే అవకాశం లభించిందని చంద్రబాబు నాయుడు గుర్తుచేసుకున్నారు.. పీవీ భారత ముద్ద బిడ్డ, భారత రత్న.. అసలుసిసలు తెలుగు బిడ్డ అని కీర్తించారు.. ఆయనతో నాకు మంచి సన్నిహిత సంబంధాలు ఉండేవని గుర్తుచేసుకున్నారు.. 17 భాషల్లో పీవీ నిష్ణాతుడు.. కానీ,



ప్రస్తుతం హిందీ భాష నేర్చుకోవడం పై పెద్ద రాద్ధాంతం చేస్తున్నాం అని విమర్శించారు. ఎంతో సంయమనం, ఆలోచనపరమైన దార్శనికుడు, రాజనీతిజ్ఞుడు పీవీ అంటూ కొనియాడారు. గతంలో భారత ఆర్థికాభివృద్ధి రేటు- 3 నుంచి 5 శాతం ఉండేది.. గతంలో భారత దేశానికి చెందిన బంగారాన్ని తాకట్టు- పెట్టే పరిస్థితుల్లో ఉన్నాం.. పిల్లి రంగు నలుపా, తెలుపా అనే వ్యత్యాసంతో చూడరాదు.. ఎలుకను పట్టుకునే పిల్లి అయితే చాలు అన్నారు చంద్రబాబు.. సంక్షోభాన్ని ఒక అవకాశంగా తీసుకోవాలి. సరిగ్గా అదే చేశారు పీవీ నరసింహారావు అని తెలిపారు.. 1991లో దివంగత పీవీ నరసింహారావు ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణల ఫలాలను ఇప్పుడు దేశ ప్రజలంతా అనుభవిస్తున్నారు.. అన్ని పార్టీల మధ్య రాజకీయ ఏకాభిప్రాయం సాధించడంలో అసాధారణ ప్రతిభాశాలి పీవీ అంటూ ప్రశంసలు కురిపించారు చంద్రబాబు. 2014లో ప్రపంచంలో 11వ ఆర్థిక శక్తిగా భారత్ ఉంది.. 2028 కల్లా భారత్ మూడవ ఆర్థిక శక్తిగా ఆవిర్భవిస్తామన్న విశ్వాసం నాకు ఉందన్నారు చంద్రబాబు.. 2047 కల్లా భారత్ ప్రపంచంలోనే నెంబర్ 1 ఆర్థిక శక్తిగా ఆవిర్భవిస్తామనడంలో ఏమాత్రం సందేహం లేదన్నారు.. 1991లో పీవీ నరసింహారావు ఆర్థిక సంస్కరణలు అమలు చేయడం ప్రారంభించారు.. అప్పట్లో 3 నుంచి 4 వరకు భారత్ ఆర్థికాభివృద్ధి రేటు ఉండేది.. ప్రస్తుతం భారత్ ఆర్థికాభివృద్ధి రేటు- 6 నుంచి 7 వరకు ఉంది. 2047 కల్లా భారత్ వృద్ధి రేటు- 10కి మించి ఉంటుందనే నమ్మకాన్ని చంద్రబాబు నాయుడు వ్యక్తం చేశారు.

# ఢిల్లీలో కేంద్ర హెూంమంత్రి అమిత్ షాను కలిసిన ఏపీ సీఎం చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

పోలవరం-బనకచెర్ల లింక్ ప్రాజెక్ట్ గురించి కూడా చర్చ జరిగింది. ఈ ప్రాజెక్ట్ ద్వారా పోలవరం నుండి 200 టీఎంసీల వరద నీటిని కర్నూలు జిల్లాలోని బనకచెర్ల రెగ్యులేటర్కు మళ్లించి కరువు పీడిత రాయలసీమ ప్రాంతానికి ప్రయోజనం చేకూర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చంద్రబాబు తెలిపారు. గోదావరి నది మిగులు జలాలను ఉపయోగించుకోవడానికి ఆంధ్రప్రదేశ్కు ఉన్న హక్కును చంద్రబాబు నొక్కి



చెప్పారు.గోవా గవర్నర్గా సీనియర్ టీడీపీ నాయకుడు అశోక్ గజపతి రాజును నియమించినందుకు ముఖ్యమంత్రి కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. చంద్రబాబు నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సరస్వత్తో రాయలసీమ ప్రాంతంలో ఏరోస్పేస్ మరియు డిఫెన్స్ పరిశ్రమల స్థాపనపై చర్చించారు. అలాగే, విశాఖపట్నం మరియు విజయవాడలలో మెట్రో ప్రాజెక్టులపై చర్చించడానికి ఢిల్లీ మెట్రో రైల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వికాస్ కుమార్తో కూడా సమావేశమయ్యారు.

## విభజన హామీల అమలు కోసం

# జూలై 18 న ఛలో డిల్లీ.

### నంద్యాల డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి ఎస్. శివ.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 15:** కేంద్ర ప్రభుత్వం విభజన హామీలు అమలు చేయడంలో నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈనెల 18న ఛలో డిల్లీ నిర్వహించడం జరుగుతుందని నిరుద్యోగ యువత పాల్గొని జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి శివ తెలిపారు. డివైఎఫ్ఐ పట్టణ కార్యాలయం నందు ఛలో డిల్లీ పోస్టర్లు ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా నంద్యాల డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి శివ మాట్లాడుతూ రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్ కు విభజన హామీలు అనేకం ఇచ్చారని కానీ నేటికి అవి అమలు దిశ కు చర్యలు చేపట్టడం లేదన్నారు.ముఖ్యంగా విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా ఇస్తామని చెప్పారు కానీ ఇప్పుడు అది ముగిసిన అధ్యయమని అంటున్నారు. తిరుపతిలో జరిగిన సభలో తిరుమల వెంకన్న సాక్షిగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఐదు సంవత్సరాల హోదా ఇస్తామని ఇప్పటికే ఏం లేదన్నారు.హోదా ఇవ్వకపోవడానికి కేంద్రానికి ఉన్న అడ్డంకులు ఏమిటని ప్రశ్నించారు. దొనకొండలో పారిశ్రామిక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని.పరిశ్రమలు వస్తే వలసలు కరువు తీరుతుందని అన్నారు.32 మంది ప్రాణ బలిదానం తో ఏర్పరుచుకున్న విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ దిశగా కేంద్రం అడుగుగులు వేస్తుందని అన్నారు.ప్రస్తుతం కూటమి ప్రభుత్వం కేంద్రం భాగస్వామ్యంలో కీలక భూమిక పోషిస్తున్న తరుణం లో ఇదే సరైన సమయం అని కేంద్రం పై ఒత్తిడి తెచ్చి విభజన హామీలు అమలుకు చర్యలు చేపట్టాలని కోరుతున్నాం అన్నారు. ఏపీ అంటే అమరావతి,పోలవరమే కాదని విభజన హామీలు కూడా ఉన్నాయని,వెనుకబడిన ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతం ముఖ్యమే అన్నారు. పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగి యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు.18న డిల్లీ లో జంతర్ మంతర్ వద్ద జరిగే మహా ధర్నా లో యువత పాల్గొని జయప్రదం పిలుపునిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ సహాయ కార్యదర్శి సాయి, అంజి, రమణ, సుదర్శన్, రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ 6400 కోట్లు విడుదల చేయాలి.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 15:** పీజీ విద్యార్థులకు ఉరితాడుగా మారిన జీవో నెంబర్ 77 ని రద్దుచేసి ప్రతి విద్యార్థికి ఫీజు రియంబర్స్మెంట్ ని వర్తింపజేయాలి.ప్రభుత్వ హాస్టల్స్ లో మౌలిక సదుపాలు కల్పించి హాస్టల్ విద్యార్థులకు మెస్ కాస్మోటిక్ చార్జీలను పెంచాలి.ఈ సందర్భంగా బహుజన స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పాలుట్ల రమణ మరియు జిల్లా అధ్యక్షులు పెద్ద స్వామి నంద్యాల జిల్లా ఆఫీస్ లో వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ 6400 కోట్ల రూపాయలు విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించడం పక్కన పెట్టేసి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతోందని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించి ఖాళీగా ఉన్నటువంటి ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో మౌలిక సదుపాయాలు కల్పించి మిస్ కాస్మోటిక్ చార్జీలను పెంచి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేలా చూడాలని వారు డిమాండ్ చేశారు మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను ఆపాలి షరతులు లేకుండా తల్లికి వందనం పథకాన్ని అమలు చేయాలి విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు సిద్ధమవుతామని వారు హెచ్చరిక తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నాగ మద్దిలేటి, చక్రి, రహీమ్, గణేష్, సురేష్, జాన్ పాల్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీమతి దుర్గా భాయ్ దేశ్ ముఖ్ సేవలుచిరస్మరణీయం.

### సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి.

**ఆంధ్ర ప్రగతి డోన్ జూలై 15:**
జూలై 15 న స్వాతంత్ర్య సమరయోధురాలు శ్రీమతి దుర్గాభాయ్ దేశ్ ముఖ్ జయంతి సందర్భంగా మరియులివిద్యార్థులకు ఆరోగ్యం,వాతావరణ కాలుష్యం పై అవగాహన సదస్సు
డోన్ పట్టణంలోని డోన్ కొత్తపేట జెడ్ పి హెచ్ హై స్కూల్ నందు సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి ఆధ్వర్యంలో స్కూల్ ఇన్చార్జ్ హెడ్మాస్టర్ బి. చంద్రుడు అధ్యక్షతన స్వాతంత్ర్య సమరయోధురాలు శ్రీమతి దుర్గాభాయ్ దేశ్ ముఖ్ జయంతి పురస్కరించుకుని వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘణంగా నివాళి అర్పించారు. వారిని స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా హై స్కూల్ ఇన్చార్జ్ హెడ్మాస్టర్ బి. చంద్రుడు, సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి మాట్లాడుతూ.. మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి పేర్కొన్నారు.శ్రీమతి దుర్గాబాయి దేశ్ముఖ్ పేరు









పొందిన స్వాతంత్ర్య సమర యోధురాలు, సంఘ సంస్కర్త మరియు రచయిత్రి. ఈమె 1909వ సంవత్సరం జూలై 15వ తేదీన రాజమండ్రిలో కృష్ణవేణమ్మ, రామారావు దంపతులకు దుర్గాబాయి జన్మించారు. ఈమె బాల్యం నుండీ ప్రతిభాపాఠవాలను కనబరుస్తూ హిందీలో పాండిత్యాన్ని సంపాదించి, హిందీ పాఠశాలను నెలకొల్పి అన్నివయసులవారికీ విద్యాబోధన అందించేవారు.బెనారస్ విశ్వవిద్యాలయం నుండి మెట్రి క్యులేషన్, ఆంధ్రా విశ్వవిద్యాలయం నుండి ఎం.ఏ , ఎల్.ఎల్.బి పూర్తిచేసింది.దుర్గాబాయి చిన్ననాటి నుండే స్వాతంత్ర్య పోరాటంలో పాలుపంచుకుంది. తెలుగుగడ్డ పై మహాత్మా గాంధీ రాకను పురస్కరించుకుని 12 ఏళ్ళ వయసులోనే ఈమె విరాళాలను సేకరించి ఆయనకు అందజేసింది. శ్రీ మహాత్మ గాంధీ కి తన వంతుగా తన చేతులకు ఉన్న బంగారు గాజులను కూడా విరాళంగా అందించింది. స్త్రీల అభ్యున్నతి కోసం ఎనలేని కృషి చేసిన దుర్గాభాయికి ఆంధ్ర విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది మరియు పద్మ విభూషణ్ ,నెహ్రూ లిటరసీ అవార్డు, యునెస్కో నుండి పాల్ జి హాఫ్మన్ అవార్డు పొందిన మహోన్నతమైన స్త్రీ మూర్తి. ఈమె మే 9 - 1981 న స్వర్గస్తులైనారు. ఇలాంటి మహనీయులైన స్వాతంత్ర్య సమరయోధులను ఎల్లవేళల స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని , సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి,హై స్కూల్ ఇన్చార్జ్ హెడ్మాస్టర్ బి చంద్రుడు కోరారు.

## ప్రభుత్వం ఎన్నికల హామీ అయిన

# సూపర్ సిక్స్ అమలకు నోచుకోలేదు.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 15:**
భారత కమ్యూనిస్టు పార్టీ యాపదిన్నె గ్రామ శాఖ మహాసభలు ఘనంగా జరిగాయి పార్టీ అరుణ పతాకాన్ని యాపదిన్నె శాఖ కార్యదర్శి పాపారాయుడు ఆవిష్కరించారు ర్యాలీగా వెళ్లి మహాసభలను జయప్రదం చేయాలని పార్టీ శ్రేణులు కదము తొక్కారు. ఈ కార్యక్రమానికి సిపిఐ శాఖ కార్యదర్శి పాపారాయుడు అధ్యక్షతన జరిగింది. యాపదిన్నె గ్రామ శాఖ మహాసభలు కు ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే రామాంజనేయులు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు హాజరయ్యారు మహాసభల ఉద్దేశించి మాట్లాడుతున్నది. రామాంజనేయులు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ భారత గడ్డపై అవతరించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్నది ఆవిర్భావం నుండే దేశ స్వతంత్రం కోసం భూమి కోసం భుక్తి కోసం విముక్తి కోసం సమస్యల పోరాటం నిర్వహించింది ప్రభుత్వ రంగ సంస్థల ఏర్పాటు కోసం బ్యాంకుల జాతీయ కరణభూసంస్కరణ చట్టం ఉపాధి హామీ సమాచార హక్కు ఆహార భద్రత చట్టం తీసుకురావడంలో క్రియాశీల పాత్ర పోషించింది. దేశ సమైక్యత సమగ్రత సమానత్వం కోసం పోరాడుతున్నది. మోడీ ప్రభుత్వం ఎన్నికల్లో చెప్పిన నల్లధనం వెతికితీత పన్నుల తగ్గింపు జన్ ధన్ యోజన ద్వారా మహిళల అకౌంట్లో లక్షల జమ ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగుల ఇస్తామని వాగ్దానాలు అమలు చేయడంలో గోరంగ విఫలమైందని పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను సమూలంగా మార్చి శ్రమజీల దోపిడీ చేసేందుకు ద్వారాలు తెరిచి వ్యవసాయ కార్పొరేటర్ కంపెనీ కట్టబెట్టిన ప్రయత్నిస్తుంది. ప్రభుత్వ విద్యారంగాన్ని ప్రణాళికగా నిర్వీర్యం చేసే ప్రైవేటు యూనివర్సిటీలో పేరుతో అమ్మకానికి పెట్టడమే కాకుండా విద్యార్థుల మెదల్లో మతవిద్వేశాలను చొ పిస్తున్నదివారన్నారు. నంద్యాల జిల్లా డోన్ లో జరిగే ఈ నెల 30 31న జరిగే ఈ మహాసభ వేదిక కాబోతున్నాయిచర్చించి కార్యక్రమం రూపొందించి భవిష్యత్తులో సమరసిల పోరాటాలను సమయత్వం చేయడానికి జరుగుతున్నాయి అన్నారు. జిల్లా కార్యదర్శి.ఎన్ రంగనాయుడు మాట్లాడుతూ.. నూతన జిల్లాగా ఏర్పడిన తర్వాత రైల్వే 99 రోడ్డు రవాణా సౌకర్యాలు మెరుగుపరచాలి. జిల్లాలోనే పరిశ్రమల్లో




స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం పరిశ్రమల కోసం భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం తక్షణమే చెల్లించాలి మధ్యతరగతి ఉద్యోగ కార్మిక మేధావి రైతంగా వ్యవసాయ కార్మికుల మహిళా యువజన విద్యార్థి చేనేతల బలహీన వర్గాల దళితుల గిరిజనుల మైనార్టీల పైన జరుగుతున్న దాడులను ఆరికట్టాలని రాష్ట్రంలో డబల్ ఇంజిన్ సర్కార్ అనిచెప్పుకుంటున్న చంద్రబాబు ప్రభుత్వం ఎన్నికల హామీ అయిన సూపర్ సిక్స్ పథకాలు నోచుకోలేదు రాష్ట్రంలో వైన్ ల్యాండ్ శాండు మాఫియా పాలక పార్టీలో ఏవైనా తగు చర్యలు తీసుకున్నారా అంటే యధావిధిగా కొనసాగిస్తున్నాయి. ప్రాజెక్టుల పూర్తి పరిశ్రమలను ఏర్పాటు పై దృష్టి సారించడం లేదు ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక వర్గానికి వేతనాల పెంపు బకాయిల చెల్లింపు ఉద్యోగ భద్రత కనీస వేతనం చట్టం అమలు జాప్యం జరుగుతున్నది విద్యార్థులకు ఫీజు రిబర్స్మెంట్ పై దాటవేత వైఖరి అవలంబిస్తుంది వారన్నారు డోన్ లో జరిగేజిల్లా మహాసభలు జరుగుతున్న సందర్భంగాభవిష్యత్తు కార్యచరణ రూపొందించి ఉద్యమాలకు సిద్ధమవుతామని వారన్నారు.రాధాకృష్ణ మాట్లాడుతూ యాపదిన్నె గ్రామంలో ప్రభుత్వ స్థలములో బస్టాండుకు గ్రామ ప్రజలు వినియోగించుకుంటున్నారు. అయితే కొందరు వ్యక్తులు బస్టాండుకు వినియోగించుకున్న స్థలాన్ని ఆక్రమించుకొని వారి వ్యాపార లావాదేవీల కోసం ఇంటి నిర్మాణాన్ని చేపడుతున్న వారిని కఠినంగా చర్యలు తీసుకోవాలని అక్రమంగా కట్టడాలను కడితే సిపిఐ పార్టీగా చూస్తూ ఊరుకోమని అక్రమంగా కట్టిన గోడను తీసి రోడ్లో వేస్తామని వారు హెచ్చరించారు.మహాసభల అనంతరం నూతన కమిటీ 7 మందితో పాటు యాపదిన్నె శాఖ కార్యదర్శిగా పాపారాయుడు సహాయ కార్యదర్శిగా రాజును ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి నారాయణ సిపిఐ జిల్లా సమితి సభ్యులు పులి శేఖర్ మండల సహాయ కార్యదర్శి హుస్సేన్ పీరా సిపిఐ నాయకులు నాగరాజు ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు వాసు అఖిల భారత యువజన సమైక్య డోన్ మండల కార్యదర్శి పృథ్వి కుమార్ ఎద్దుపెంట శాఖా కార్యదర్శి ఎర్రి స్వామి సహాయ కార్యదర్శి సుధాకర్ కార్యదర్శి గోపాలు రంగన్న గోరంట్ల పులికొండ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యవర్తిత్వంతో సమయం వృధా కాదు.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 15:**
వివిధ కేసుల్లో మధ్యవర్తిత్వం చేయడం ద్వారా సమయం వృధా కాదని త్వరితగతిన ప్రయోజనం చేకూరుతుందని మండలం లీగల్ సెల్ చైర్మన్, మూడోఅదనపు జిల్లా జడ్జి అమ్మన రాజు పేర్కొన్నారు.మంగళవారం కోర్టు భవనంలో మీడియేషన్ ఫర్ ద నేషన్ కార్యక్రమంలో భాగంగా విలేకరులకు మధ్యవర్తిత్వం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి అమ్మన్న రాజా మాట్లాడుతూ మార్గదర్శకం వల్ల సమస్య సామరస్య పూర్వకంగా కేసులను పరిష్కరించుకో వచ్చున్నారు.పెండింగ్లో ఉన్న ఆయా సంస్థల సివిల్ కాంపౌండ్,క్రిమినల్ కేసులు రాజీ పడదగ ఇతర కేసుల గురించి గుర్తించి వాటి పరిష్కారానికి మధ్యవర్తిత్వం ఉపయోగపడుతుంది అన్నారు.ఈనెల 10వ తారీఖు నుంచి 16వ తారీకు వరకు మధ్యవర్తిం పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మధ్యవర్తిత్వం పై శిక్షణ పొందిన సీనియర్ న్యాయవదులు రామచంద్రరావు,సాయి స్వరూప్ లు మధ్యవర్తిత్వంపై ప్రింట్, ఎలక్ట్రానిక్ ప్రతినిధులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోర్టుల్లో ఏళ్ల తరబడి కేసులు పెండింగ్లో ఉన్నాయని,కక్షిదారులు ఆహ్లాధకర వాతావరణం లో మధ్యవర్తిత్వం ద్వారా రాజీ



పడితేసమయం,డబ్బు,ఆదాముతుందన్నారు.కేసుల రాజికి ప్రత్యేక న్యాయవాదులను, అనుభవంగ్నుల సేవలు ఆధ్వర్యంలో వినియోగించవచ్చు. మధ్యవర్తిత్వంలో ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని వారు తెలిపారు. రాజీదారుల మధ్య మాత్రమే రహస్యంగా కౌన్సిలింగ్ ఇవ్వబడుతుందని వారు తెలిపారు. విరుపక్షాల మధ్య అంతరాల తొలగించుకోవచ్చని, మాటలు లేని పరిస్థితి తొలగి మనసులోని భావన తెలియజేసే అవకాశం మధ్యవర్తిత్వంలో ఉన్న విషయం అన్నారు. పరస్పరం గౌరవం, కాలయాపన లేని వివాద పరిష్కారమని ఇటువంటి కార్యక్రమాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సెటిల్మెంట్ అయిన తర్వాత కోర్టు జడ్జిల ఆధ్వర్యంలో చట్టప్రకారం అవార్డు ఇవ్వబడుతుందని తెలిపారు. పైకోర్టులకు అప్పి లేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రత్రికప్రతినిధులు ద్వారకానాథ్, నరసింహులు, కుమార్, రాజశేఖర్, సాయి ఇమ్రాన్ ఎలక్ట్రానిక్ ప్రతినిధులు పాల్గొన్నారు. మండల లీగల్ సెల్ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం వన్ నేషన్ -మీడియేషన్ కార్యక్రమం పై వన్ కే వాక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు మెడియేషన్ ప్రతినిధులు వెదుర్ల రామచంద్రరావు, సాయిస్వరూప్ లు తెలిపారు. ఈ కార్యక్రమం లొ జడ్జీలు, రిటైర్డ్ జడ్జిలు న్యాయవాదులు,ఎన్జీవోస్,స్టేట్ హోల్డర్స్,న్యాయపరిక్షణసభ్యులు, ప్రజలు హాజరు అయి విజయవంతం చేయాలని పిలిపునిచ్చారు.

# కేంద్ర ఎన్నికల సంఘంతో టీడీపీ బృందం సమావేశం.

### ఓటర్ల జాబితా పారదర్శకతపై సూచనలు ఇచ్చాం.

### ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా జూలై 15:**ప్రజల నమ్మకాన్ని పెంపోందించే విధంగా ఎన్నికల విధానంలో మార్పులు అవసరమని, ఓటర్ల జాబితా పారదర్శకతపై కేంద్ర ఎన్నికల సంఘానికి టీడీపీ తరుపున సూచనలు అందించామని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు. మంగళవారం ఢిల్లీలో తెలుగు దేశం పార్టీ బృందంతో కేంద్ర ఎన్నికల సంఘంతో సమావేశమైయ్యామని అన్నారు. ఓటరు జాబితా పారదర్శకతపై మా సూచనలు అందించామని, సుప్రీంకోర్టు మార్గదర్శకాలు అమలు అంశంపై లోతుగా చర్చించడం జరిగిందన్నారు. ప్రజల నమ్మకాన్ని పెంపొందించే విధంగా ఎన్నికల విధానాల్లో మార్పులు అవసరమని, అన్ని పార్టీ అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని ఎన్నికల సంఘానికి టీడీపీ నుంచి తెలియజేశామని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, లోక్ సభ టీడీపీ పక్షనేత లావు శ్రీకృష్ణ దేవరాయలు, ఎమ్మెల్యేలు దగ్గుమల్ల ప్రసాదరావు, కూన రవికుమార్, టి. జోష్నలు పాల్గొన్నారు.

# రుద్రవరం మేజర్ పంచాయతీ ఈవో సుబ్బారావు సస్పెండ్.

**ఆంధ్ర ప్రగతి రుద్రవరం జూలై 15:**
రుద్రవరం మేజర్ పంచాయతీ ఈవో సుబ్బారావును ఉన్నతాధికారులు సస్పెండ్ చేసినట్లు ఎంపీడీవో భాగ్యలక్ష్మి తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీడీవో భాగ్యలక్ష్మి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ సంబంధించి న నిధులు దుర్వినియోగము తదితర అభియోగాలపై ఉన్నతాధికారులు సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో సస్పెండ్ చేసినట్లు ఎంపీడీవో తెలిపారు. ఆయన స్థానంలో రుద్రవరం మూడవ సచివాలయం పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున రెడ్డి కి ఇన్చార్జి బాధ్యతలు అప్పగించి రికార్డులు అందజేసినట్లు ఎంపీడీవో తెలిపారు.


ఉన్నతాధికారులు సస్పెండ్ చేసిన రుద్రవరం మేజర్ పంచాయతీ ఈవో సుబ్బారావు.

# ఆశా వర్కర్స్ కు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి

## ఆశలకు పని భారం తగ్గించాలి. సిఐటియు డిమాండ్.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 15:**
గత 20 సంవత్సరాలుగా పేద ప్రజలకు గర్భవతులు బాలింతలు చిన్న పిల్లలకు వైద్య సేవలు అందిస్తున్న ఆశా కార్యకర్తలకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు వి. యేసు రత్నం ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి నాగమణి జి రమణకుమారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశ వర్కర్స్ గ్రీవెన్స్ సందర్భంగా డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ వెంకటరమణ కు సమస్యలతో కూడిన మెమొరాండం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని పీహెచ్సీలలో నేటికీ వ్యాక్సిన్ బాక్సులు ఆశాలతో తెప్పిస్తున్నారని స్కూటం బాక్సులు మరియు సెంటర్లలో క్లీనింగ్ ఆశలతో చేయిస్తున్నారని ఇవి చేయకపోతే డ్యూటీలో బెదిరింపులకు పాల్పడుతున్నారని వెంటనే సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అయినా విద్యాధీన పెన్షన్లతదితర పథకాలు ఆశలకు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఎన్ సి డి సి డి సర్వే ఆశలతో చేయించరాదని వారు కోరారు. ఆశాలకు రిటర్మెంట్ వయసు 62 సంవత్సరాల కు పెంచి వెంటనే జీవో ఇవ్వాలని ఒప్పంద జీవోలు వెంటనే అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశా కార్యకర్తలకు గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం 10 లక్షలు కోరారు. ఆశాలకు రికార్డ్స్ ప్రభుత్వమే సరఫరా చేయాలని ఆశాల రిక్రూట్మెంట్లో రాజకీయ జోక్యం లేకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వం ఆశలకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వారు కోరారు. రాజకీయ వేధింపులు లేకుండా చూడాలి. ప్రభుత్వ ము ఆశ వర్కర్స్ సమస్యను పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ గ్రీవెన్స్ మీటింగ్లో చెన్నమ్మ శివమ్మ వరలక్ష్మి కృపావతి వెంగమ్మ నాగేంద్రమ్మ సువర్ణమ్మ పుష్పావతి శిరోమనమ్మ నాగమణి వెంకటేశ్వరమ్మ తిరుపాలమ్మ నజురునిస శివలక్ష్మి మరియమ్మ రాజేశ్వరమ్మ సుధారాణి లక్ష్మీదేవి భారతి విజయ జిల్లాలోని పిహెచ్సి యుపిహెచ్సి లీడర్లందరూ ఈ గ్రీవెన్స్ లో పాల్గొన్నారు.



# కల్తీ విత్తనాలు ఎక్కడ దొరికినా దాని మూలాలు నంద్యాలలో దొరుకుతున్నాయి..!

## నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు

..నాణ్యమైన విత్తనాలు అందించండి...కల్తీ విత్తనాలు అరికట్టండి.
...కొత్త వంగడాలు కనిపెట్టేందుకు కృషిచేయండి.
...సాదారణ పంటలతో పాటు మిల్లెట్ పంటలపై ఆలోచించండి.
... ఆర్గానిక్,స్వల్పకాలిక పంటలపై అవగాహన కల్పించండి.
...గ్రామంలో పర్యటించి ...రైతుల్లో అవగాహన పెంచండి.
...రైతుల పొలాల్లో భూసార పరీక్షలు నిర్వహించండి.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 15:**
దేశంలో నంద్యాల అంటేనే సీడ్ హబ్ అనే పేరును కొందరివల్ల దేశంలో కల్తీ విత్తనాలు ఎక్కడ దొరికినా నంద్యాలలో మూలాలు దొరుకుతున్నాయని ,కల్తీ విత్తనాలు అరికట్టాలని నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు పేర్కొన్నారు.నంద్యాల పట్టణంలోని నేషనల్ సీడ్ కార్పొరేషన్ కార్యాలయాన్ని సందర్శించారు.అక్కడ జరుగుతున్న విత్తన శుద్ధినీ పరిశీలించారు.ఆర్య మేనేజర్ మోహన్ రాజుతో మాట్లాడి కొన్ని సూచనలు చేశారు.దేశ వ్యాప్తంగా ప్రధాని నరేంద్ర మోదీ ఈ ఏడాది నకిలీ విత్తనాలు అరికట్టడం,యూరియా పై ప్రత్యేక శ్రద్ధ పెట్టారన్నారు.రైతులు బాగుంటేనే దేశం అభివృద్ధి చెందుతుందని ప్రధాని పేర్కొన్నారని అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాల అంటేనే సీడ్ హబ్ గా పేరుగాంచింది అన్నారు.కొందరు స్వార్థపరులవల్ల నకిలీ విత్తనాలు తయారుచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.దేశంలో నకిలీవిత్తనాలు ఎక్కడ దొరికినా మూలాలు నంద్యాలలో దొరుకుతున్నాయి అన్నారు.అధికారులు,రైతులు నకిలీ విత్తనాల సమాచారం ఇవ్వాలని కోరారు.నకిలీ విత్తనాలు ఏ ప్రాంతంలో విక్రయిస్తున్న అధికారులకు చేరవేయాలన్నారు.వ్యవసాయ అధికారులు అన్ని పరిశ్రమల్లో తనికీలు ముమ్మరం చేసి నకిలీ విత్తనాలు అరికట్టాలన్నారు.రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలన్నారు.కల్తీ విత్తనాలు మార్కెట్లోకి తీసుకొచ్చి,నకిలీ విత్తనాలు రాకుండా గట్టి చర్యలు తీసుకోవాలన్నారు.కొత్త వంగడాలు సృష్టించడంలో నంద్యాలకు ఎంతో పేరు ప్రఖ్యాతులు వచ్చాయన్నారు.మారుతున్న కాలానికి అనుగుణంగా కొత్త ,కొత్త వంగడాలు సృష్టించాలని కోరారు.ప్రధానంగా అధికారులు గ్రామాల్లో పర్యటించి భూసార పరీక్షలు నిర్వహించాలన్నారు.పొలాల్లో గతంలో సేంద్రీయ ఎరువులు వాడేవారని,ప్రస్తుతం రైతులు ఎరువులు అధికంగా వేస్తున్నారన్నారు.ఎరువులు అధికంగా వేయకుండా సేంద్రీయ ఎరువులు వాడేవిధంగా రైతులకు చెప్పాలన్నారు.సాధారణ పంటలు వరి,ప్రతి,మిరప,కంది, బుద్దులు కాకుండా మిలెట్స్ పంటలపై రైతులకు ఆసక్తి కల్పించాలన్నారు.రాగులు, సొజ్జలు,కొర్రలు తదితర వాటిని పండించేవిడంగా రైతులను ప్రోత్సహించాలన్నారు.ప్రజలు అధికంగా మిలెట్స్ వంటకాలను ఆదరిస్తున్నారన్నారు.రైతులు ఇలాంటి పంటలపై దృష్టి పెడితే రైతులు అనుకున్నదానికంటే మద్దతు ధర ఎక్కువగా వస్తుందని అన్నారు.ఏయే రాష్ట్రాల్లో రైతులు అధికంగా వేసిన పంటలు ఇతర ప్రాంతాల్లో ఉన్న అధికారులు రైతులకు తెలియజేస్తే ప్రత్యామ్నాయ పంటలపై రైతులు దృష్టిపెట్టే విధంగా చేయాలన్నారు.అలాగే స్వల్ప కాలిక పంటలు 60,70 రోజుల్లో వచ్చే కొత్తిమిర,కరివేపాకు,ఆకు కూరలు,పందిరి పంటలు సొరకాయ, బీర,కాకర,చిక్కుడు,దొండ పంటలు పండిస్తే రైతులకు ఆదాయం ఎక్కువగా ఉంటుందన్నారు.పొలాల్లో పురుగుమందులు ఎక్కువగా చల్లకుండా సేంద్రీయ ఎరువులు వాడే విధంగా రైతుల్లో అవగాహన కల్పించాలన్నారు.విత్తనాలు దుకాణాల్లో కేజీ,4 కేజీల ప్యాకెట్లు దొరుకుతున్నాయి,విత్తన ప్యాకెట్లు సరైన సమయంలో విక్రయించకపోతే వాటి నీ తనికీలు చేయాలన్నారు.వెలుగోడు రిజర్వాయర్ సందర్శించిన తర్వాత నేతలు గేట్లు ఎత్తి దిగువకు నీళ్ళు అందించడంతో రైతుల కళ్లలో ఆనందం కనపడుతుంది అన్నారు.దేవుడి దయవల్ల రైతులకు 20 రోజులు ముందు నీళ్లు విడిచిపెట్టడం అదృష్టం అన్నారు.రైతులకు ప్రధాన సమస్య నకిలీ విత్తనాలు అరికట్టడం,యూరియా బ్లాక్ లో లేకుండా చర్యలు అధికారులు చేపట్టాలన్నారు.పూర్వం రైతులు పొలాల్లో సేంద్రీయ ఎరువులు వాడటంతో ఆరోగ్యంగా ఉన్నారన్నారు.పంటలకు ఎరువులు అధికంగా వాడడంతో ప్రజలు అనారోగ్యాల భారిన పడుతున్నారని అన్నారు.అధికారులు నకిలీ విత్తనాలు విక్రయించేవారు భారతం పట్టాలని అన్నారు.





# హెచ్ ఎన్ ఎస్ ఎస్ నీటి విడుదల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్.







**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూలై 15:**
ఈనెల 17వ తేదీ జిల్లాలోని నందికొట్కూరు మండలం మల్యాల పంపింగ్ స్టేషన్ వద్ద విస్తరణ పూర్తయిన హంద్రీనీవా కాలువకు నీటిని విడుదల చేయనున్న సందర్భంగా ఏర్పాట్లను పటిష్టంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్, నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి మల్యాల పంపింగ్ స్టేషన్ నుంచి హెచ్ ఎం ఎస్ ఎస్ కాలువకు నీటిని విడుదల చేయు కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి .రాజకుమారి మాట్లాడుతూ...హెచ్ ఎన్ ఎస్ ఎస్ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీటి విడుదల చేసేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పగడ్బందీగా చేపట్టాలని నీటిపారుదల శాఖ అధికారులకు సూచించారు. నీటి విడుదల కార్యక్రమానికి సంబంధించి మంత్రులు ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు వచ్చే అవకాశం ఉన్నందున సభా వేదిక నందు రైతులకు సీటింగ్, తాగునీటి సదుపాయం తదితర ఏర్పాట్లు పక్కాగా చేపట్టాలన్నారు. బహిరంగ సభ వద్ద రైతులు ఎటువంటి తోపులాటలు జరగకుండా అవసరమైన ఏర్పాట్లు పక్కాగా పూర్తి చేయాలన్నారు.
అనంతరం జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా మాట్లాడుతూ... గాలేరు నగరి సుజల స్రవంతి ద్వారా నీటి విడుదల చేసే కార్యక్రమాలకు సంబంధించి రైతులు నుంచి ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పోలీస్ యంత్రాంగం ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నీటిపారుదల శాఖ అధికారులు,వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## లింగాల గట్టు చేపల వేటలో

# ఇరువర్గాల మధ్య ఘర్షణ.

**ఆంధ్ర ప్రగతి శ్రీశైలం జూలై 15 :** శ్రీశైలం మండలం లింగాల గట్టు చేపల వేటలో ఇరువర్గాల మధ్య తీవ్రస్థాయిలో ఘర్షణ నెలకొంది ప్రవహిస్తున్న నీటిపై ఒకరిపై ఒకరు వాగ్వాదానికి దిగి తెడ్డు కర్రలతో పరస్పర దాడులకు పాల్పడిన మత్స్యకారులు దాడిలో స్వల్ప గాయాలైనట్లు సమాచారం శ్రీశైలం జలాశయానికి నీటి ప్రవాహం తగ్గుముఖం పట్టడంతో గేట్లను మూసివేసిన అధికారులు ఇదే క్రమంలో చేపల వేట కోసం జలాశయం వద్దకు పదుల సంఖ్యలో మత్యకారులు పోటీ పడటం ఇరువర్గాల మధ్య ఘర్షణకు దారితీసింది ఉదయం 11 గంటలకు సమయంలో జలాశయం గేట్లను మూసివేయగా చేపల వేట కోసం తిప్పలలో జలాశయం వద్దకు చేరుకునే క్రమంలో ఇరు వర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగిందని అది కాస్త ముదిరి ఘర్షణ వాతావరణం తలెత్తడంతో ఇరువర్గాలు ఒకరిపై ఒకరు తెడ్డు కర్రలతో దాడి చేసుకున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది ఇటీవల కాలంలో రెండు నెలలపాటు కృష్ణానదిపై చేపల వేట నిషేధం విధిస్తూ నంద్యాల జిల్లా ఫిషరీస్ డిపార్ట్మెంట్ ఉత్తర్వులు జారీ చేసింది అయినా లింగాల గట్టు గ్రామ మత్యకారులు చేపల వేట కొనసాగించడం జరుగుతుంది ఇంత తెలిసినా నంద్యాల జిల్లా ఫిషరీస్ డిపార్ట్మెంట్ నిమ్మకు నీలెత్తినట్టు వ్యవహరించడం వెనక అసలు కారణాలు తెలియాల్సి ఉంది.



# యువతకు ఉపాధి ఉద్యోగావకాశాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

## . నంద్యాల తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ జూలై 15:**
నంద్యాల పట్టణం 39 వ వార్డు నందు 39 వార్డ్ టీడీపీ ఇంచార్జ్ జాకీర్ హుస్సేన్ ఆధ్వర్యంలో సుపరిపాలన లో తొలిఅడుగు కార్యక్రమం 14 వ రోజు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి వెళ్లి స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని, కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమం సాధించి ప్రగతిని వివరించారు.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గత ఎన్నికలలో ఇచ్చిన హామీలలో భాగంగా నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాల కల్పనకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అందుకనే బాబు ముఖ్యమంత్రి గా ప్రమాణస్వీకారం చేసిన వెంటనే సుమారు 16 వేల ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కి నోటిఫికేషన్ ఇచ్చారని, రాబోయే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా అనేక పరిశ్రమలు కంపెనీ లను రాష్ట్రానికి తీసుకు వచేందుకు కూటమి ప్రభుత్వంకృషి చేస్తుందన్నారు. అనంతరం 39 వ వార్డు పర్యటించి ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వారికి వివరించి వారికి ఏమైనా సమస్యలు ఉంటే తెలుసుకోవడం జరిగిందని ఫిరోజ్ తెలియజేశారు. అలాగే సచివాలయ సిబ్బందికి సమస్యలను తెలియజేసి వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి గోవింద నాయుడు, కామిని మల్లికార్జున , ఉప్పరి సురేష్ కుమార్, టిడిపి పట్టణ అధ్యక్షుడు ఖలీల్, నూరుల్లా, అప్సర్, షబ్బీర్, అల్లా మాలిక్ జాకీర్, ఆదినారాయణ, అనీఫ్, జంబులయ్య, సాహెబ్, ఇలియానా , అబ్దుల్లా, కాజా మొహిద్దిన్ , జైలాన్ , మహిళా నాయకురాలు పద్మ , బూత్ ఇంచార్జి లు, వార్డులోని పలువురు నాయకులు, సచివాలయ సిబ్బంది, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.





# మత్తులో పడి జీవితాలను చిత్తు చేసుకో వద్దు.

## -సీఐ దస్తగిరి బాబు.





**ఆంధ్ర ప్రగతి శిరివెళ్ళ జూలై 15:** విద్యార్థులు మత్తు లో పడి జీవితాలను చిత్తు చేసుకోవద్ద ని సిఐ దస్తగిరి బాబుఅన్నారు. మండల పరిధిలోని ఎర్రగుంట్ల లో స్థానిక ఎస్ జి టి ఆర్ ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం మత్తు పదార్థాల వ్యతిరేక దినోత్సవ కార్యక్రమా లను నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షత వహించారు.
ఈ సందర్భంగా సిఐ దస్తగిరిబాబు మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాల జోలికి వెళ్ళ వద్దని సాలెగూడులా ప్రారంభ మైన దురలవాట్లు ఉక్కు సంకె ళ్లుగా మరి భవిష్యత్తును బలి చేస్తాయని విద్యార్థులకు హిత వు పలికారు. కళాశాల ఈగిల్ క్లబ్ మరియు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాస రావు ఆధ్వర్యంలో ఈ కార్యక్ర మాలను నిర్వహించారు.ఈ కార్యక్రమాలలో కళాశాల విద్యార్థిని విద్యార్థులు, సీనియర్ అసిస్టెంట్ రమేష్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎరువులు ఎమ్మార్పీ ధరలకే విక్రయుంచాలి.



**ఆంధ్ర ప్రగతి మహానంది జూలై 15:** రైతులకు విక్రయించే ఎరువులు, పురుగుమందులు ఎమ్మార్పీ ధరలకే అమ్మాలని కమలాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు నరసింహ రెడ్డి, విజిలెన్స్ ఎస్ఐ గోపాలుడు తెలిపారు. మంగళవారం మహానంది మండలం బుక్కాపురం గ్రామంలో మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో పురుగుల,ఎరువుల మందు దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం బైసాని ట్రేడర్స్ ఎరువుల, పురుగుమందుల దుకాణంలోఎరువుల నిల్వలను స్టాక్ రిజిస్టర్ లను, వివిధ రకాల అనుమతి పత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏడిఏ నరసింహారెడ్డి మాట్లాడుతూ.. ఎఫ్ సి ఓ 1985 చట్టం ప్రకారం వ్యాపారం నిర్వహించు కోవాలని, దుకాణాల యందు, గోడౌన్లలో స్టాక్ నిలువలను ప్రతిరోజు మండల వ్యవసాయ అధికారులకు తెలియచేయాలన్నారు. స్టాక్ రిజిస్టర్లు, స్టాక్ బోర్డులను ప్రతిరోజు అప్డేట్ చేయాలన్నారు. ఎరువులు,పురుగుమందులను ఎమ్మార్పీ ధరల కంటే అధికంగా విక్రయించరాదని, ప్రతి రైతుకు రసీదు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. రైతులకు తప్పకుండా ఈపాస్ మిషన్ ద్వారానే ఎరువులను విక్రయించాలని తెలిపారు. ప్రభుత్వం నుంచి అనుమతి పొందిన ఎరువులు, పురుగుమందులను మాత్రమే విక్రయించాలని హెచ్చరించారు. చట్టాన్ని ఉల్లంఘించి ఎవరైనా వ్యాపారం నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ ఆకస్మిక తనిఖీలు నిరంతరంగా కొనసాగుతాయని తెలిపారు.ఈ తనిఖీల్లో నంద్యాల మండల వ్యవసాయ అధికారి ప్రసాదరావు పాల్గొన్నారు.

## తాసిల్దార్ కు వినతిపత్రం ఇచ్చిన

# పెన్షనర్స్ అసోసియేషన్స్ సభ్యులు

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 15:**

అల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ ఫెడరేషన్ ఇచ్చిన పిలుపుమేరకు ఏపీ అన్ని జిల్లాల బాధ్యులు సభ్యులు అందరు నంద్యాల తాసిల్దార్ కార్యాలయం పక్కన బిఎస్ఎన్ఎల్ కార్యాలయం ఎదురుగా 15 వ తేది న ధర్నా కార్యక్రమం నిర్వహించరు. నంద్యాల జిల్లాలోని అధ్యక్ష కార్యదర్శులు సభ్యులు పాల్గొన్నారు. పుల్లారెడ్డి ప్రసాద్ రెడ్డి బాలనాగిరెడ్డి సుబ్బారెడ్డి సుబ్బరాయుడు జయప్రకాష్ శ్రీనివాస్ రెడ్డి పురుషోత్తం రెడ్డి లక్ష్మీనారాయణ ఆనందు తో పాటు వందలాదిమంది పెన్షనర్లు తాసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ధర్నా నిరసన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పెన్షనర్లు పాల్గొన్నారు. శాంతియుత ధర్నాలో మన అల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ ఫెడరేషన్ ఇచ్చిన పిలుపు విజయవంతం కావటం విశేషం.



**...పెన్షనర్ల డిమాండ్లు:**

1.కేంద్ర ప్రభుత్వం ఆర్థిక బిల్లుతో బాటు ప్రవేశపెట్టిన వేలిడేషన్ అమెండ్మెంట్ ను రద్దు చేయాలి, ఈ సవరణ అమలులోకి వస్తే కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులు పెన్షనర్లు మాత్రమే కాక రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు పెన్షనర్లు కూడా నష్టపోయే అవకాశం ఉంది కావున మన ఈ ఫైనాన్స్ బిల్లును అమలు కాకుండా నిలువరించవలసిన అవసరం ఉంది.

2.కేంద్రంలో 8వ పే కమిషన్ వెంటనే నియమించాలి మన రాష్ట్రంలో 12వ పే కమిషన్ కూడా వెంటనే నియమించారు తక్షణం ఐ ఆర్ ప్రకటించాలి.

3 పెండింగ్లో ఉన్న అన్ని బకాయిలు ,డిఆర్ బకాయిలు క్షమించు చెల్లించాలి.

4.ఉద్యోగ పెన్షనర్లకు కాంప్రహెన్సువ్ హెల్త్ ఇన్సూరెన్స్ స్కీము ను అమలు చేయాలి.

5. రైల్వే మరియు విమాన టికెట్లలో సీనియర్ సిటిజన్ రాయితీలను తిరిగి అమలు చేయాలి. 6.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లకు కమ్యూటేషన్ రికవరీ కాలాన్ని 15 సంవత్సరాల కాలం నుండి తగ్గించి 11 సంవత్సరాలు కు తగ్గించాలి. పై డిమాండ్స్ దేశ వ్యాప్త అమలు చేయాలని ఈ ధర్నా నిర్వహించారు.రెండవ దశలో 17- 9- 25 న 11 గంటల నుండి ఒంటిగంట వరకు ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ధర్నా చేపట్టబడుతుందన్నారు.

# విద్యార్థులలో నైపుణ్యాలు ఉంటే నాయకులు కావచ్చు..!

## బివి శ్రీకాంత్ రెడ్డి, డిస్టిక్ స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్.










**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూలై 15:** నంద్యాల పట్టణంలోని శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాలలో వరల్డ్ యూత్ స్కిల్స్ డే విద్యార్థులకు అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన డిస్టిక్ స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీ శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి స్కిల్స్ అనేవి ఇంపార్టెంట్. స్కిల్స్ నేర్చుకుని నాలెడ్జ్ పెంచుకోవచ్చు అలాగే ఇంట్లో వారికి నేర్పించవచ్చని స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీకాంత్ రెడ్డి తెలియజేశారు . సామాజిక మాధ్యమాల ద్వారా కొత్త కొత్త స్కిల్స్ నేర్చుకోవచ్చని చెప్పారు. ఎక్సెల్ లో ఎక్స్పర్ట్స్ అవ్వాలని, స్కిల్స్ కోసం టైం ను కేటాయించాలని తెలిపారు. మన భారతదేశంలో అత్యధికంగా యువత ఉన్నారు. ఎలాంటి పని అయినా మొదలుపెట్టి విజయవంతులవుతారని తెలియజేశారు యువతలో నైపుణ్య శక్తి నేర్చుకోవాలని తపన ఎక్కువగా ఉంటాయి. నైపుణ్యాలు నేర్చుకుంటే మనం ఒకరి కింద కాకుండా, మనమే పదిమందికి ఉపాధి కల్పించే స్థాయిలో ఉంటారని సందేశం ఇచ్చారు. నూతన ఆవిష్కరణల నైపుణ్యాలను ఏర్పరచుకోవాలని ప్రయత్నాలు చేయాలని అన్నారు.చదువు మాత్రమే కాకుండా నైపుణ్యాలలో కూడా ప్రావీణ్యం పొందాలని తెలియజేశారు. చైర్మన్, రామకృష్ణ విద్యా సంస్థల అధినేత ప్రొఫెసర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. మార్కులు ర్యాంకులతో ఉద్యోగాలు తెచ్చుకునే రోజులు పోయాయని, నేటి ప్రస్తుత కాలంలో నైపుణ్యాలు ఉంటేనే ఉద్యోగానికి ప్రాధాన్యత ఇస్తారని తెలియజేశారు. ఆన్లైన్లో కోర్సులు, నైపుణ్యాలు నేర్చుకోవడానికి ప్రయత్నం చేయాలని, ఇలాంటి సమయం మళ్లీ తిరిగి రాదని చెప్పారు. లైట్స్ స్కిల్స్,లాంగ్వేజ్ స్కిల్స్ ని అభివ్యక్తి నైపుణ్యాలను అభివృద్ధి చేసుకొని ముందుకు కొనసాగాలని తెలియజేశారు. ఇలాంటి కార్యక్రమాల వలన విద్యార్థులు స్ఫూర్తి పొందాలని అన్నారు. కళాశాలలో ఇంకుబేషన్ సెంటర్ ఉందని ఈ సెంటర్లో విద్యార్థులకు నైపుణ్యాలు కావలసిన సదుపాయాలు కళాశాలలో ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కళాశాల ప్రిన్సిపల్ శ్రీ కేబివి సుబ్బయ్య గారు మాట్లాడుతూ యుఎన్ఓ లోని జనరల్ అసెంబ్లీ ద్వారా వరల్డ్ యూత్ స్కిల్ డే ని 15 జులై 2014 అమలులోకి తెచ్చారని విద్యార్థులకు తెలియపరిచారు. ప్రపంచ దేశాభివృద్ధికి నైపుణ్యాలు నేర్చుకొని యువత సహాయ పడాలని చెప్పారు. యువత నైపుణ్యాలని నేర్చుకోవడంలో అశ్రద్ధ చూపించ కూడదని తెలిపారు. కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రగతి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు నైపుణ్యాలను అప్డేట్ చేసుకోమని తెలిపారు. మీ అంతట మీరే ముందుకు వచ్చి మీ టాలెంట్ ని కమ్యూనికేషన్స్ స్కిల్స్ ని మెరుగుపరుచుకోవాలని తెలిపారు. నైపుణ్యాల విషయాలలో విద్యార్థులు సామాజిక మాధ్యమాల ద్వారా నైపుణ్యాలను వృద్ధి చేసుకోవాలని అన్నారు. కళాశాల విద్యార్థులు కూడా ఎంతో చక్కగా మాట్లాడారు. కార్యక్రమములో ముఖ్యఅతిథి అయిన శ్రీ శ్రీకాంత్ గారిని కళాశాల ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ లలితా సరస్వతి, విజయకాంత్, హిమబిందు, మురళీధర్, మహేష్ గుప్తా శేఖర్ కళాశాల విద్యార్థులు పాల్గొని జయప్రదం చేశారు. జాతీయ గీతం ఆలాపనతో కార్యక్రమం ముగిసింది.

## వెలుగోడు రిజర్వాయర్ నుండి నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ.





**ఆంధ్ర ప్రగతి వెలుగోడు జులై 15:** వెలుగోడు రిజర్వాయర్ నుంచి తెలుగు గంగకు ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తో పాటు ఆత్మకూరు ఎమ్మెల్యే ముండ రాజశేఖర్ రెడ్డి లునీటిని విడుదల చేశారు. చంద్రబాబు నాయుడు రాయలసీమ రైతుల కోసం ఎంత కృషి చేస్తున్నారని. గత ప్రభుత్వంలో ఐదు సంవత్సరాలు నీరు లేక రైతులు చాలా ఇబ్బంది పడ్డారని. ఎన్నోసార్లు మేమే కలెక్టర్ తో మాట్లాడి రైతులకు నీటిని విడుదల చేయడం జరిగిందని తెలిపిన తెలిపారు.వైసిపి నాయకులు ఎన్డీఏ కూటమి చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక అసత్య ప్రచారాలు చేస్తున్నారని. ఇప్పటికైనా అసత్య ప్రచారాలు చేయడం మానుకొని. ప్రజల కు మేము చేసే మంచిని చూడాలని తెలిపిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు.రైతుల కోసం మొన్న శ్రీశైలం వచ్చి చంద్రబాబు నాయుడు గేట్లు ఎత్తి నీటిని విడుదల చేయడం జరిగిందని. ఈరోజు మళ్లీ ఇక్కడ తెలుగు గంగ కాలువకు నీటిని విడుదల చేయడం జరిగిందని. రైతులందరి తరఫున సీఎం చంద్రబాబు నాయుడు కు కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు.

## ఘనంగా దస్తగిరి స్వామి,మౌలాలి స్వామి జాతరలు.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 15:** నంద్యాల పట్టణంలోని నందమూరి నగర్ లో వెలిసిన మౌలాలి స్వామి జాతర్లలో భాగంగా ఘనంగా దస్తగిరి స్వామిని కాలనీవాసులు ఊరేగించారు. గోపవరం సాయినాథ్ రెడ్డి, సునీల్ రెడ్డి బ్రదర్స్ సహకారంతో పీర్ల చావిడి ముత్తవలి రఫీ సమక్షంలో మద్దిలేటి, కరీముల్లా,సలాం, ఖాదర్ బాషా, జమాల్ వలి ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వైసీపీ ముస్లిం, మైనారిటీ టౌన్ సెక్రటరీ జమాల్ వలి మాట్లాడుతూ గత 36 సంవత్సరాల నుంచి సాయినాథ్ రెడ్డి, సునీల్ రెడ్డి,జయ ప్రకాష్ రెడ్డి సహకారంతో మౌలాలి స్వామి జాతరలు ఘనంగా జరుపుకుంటున్నామని, భక్తి, శ్రద్దలతో స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి ఊరేగిస్తామని అన్నారు. ఈ జాతరలో నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి దాదాపు 2000 మంది ప్రజలు హాజరవుతారని తెలిపారు. జాతరలు ఘనంగా జరుపుకోవడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

# కేరళ నర్స్ నిమిషకు భారీ ఊరట

## యెమెన్‌తో కేంద్రం చర్చలు ఫలవంతం -ఉరి అమలు తాత్కాలికంగా వాయిదా

న్యూఢిల్లీ,,**జూలై 15 ఆంధ్ర ప్రగతి** యెమెన్‌లో కేరళ నర్సు నిమిష ప్రియకు భారీ ఊరట దక్కింది. యెమెన్ ప్రభుత్వం చివరిక్షణంలో ఉరిశిక్ష అమలును వాయిదా వేసింది. ప్రస్తుతం యెమెన్ ప్రభుత్వంతో కేంద్రం చర్చలు కొనసాగుతున్నది. కేంద్ర ప్రభుత్వం అన్ని రకాలుగా ఆమెను రక్షించేందుకు ప్రయత్నిస్తుంది. ఎట్టకేలకు ఆ ప్రయత్నాలు ఫలించడంతో బుధవారం అమలు కావాల్సిన ఉరిశిక్ష తాత్కాలికంగా వాయిదా పడింది. ఆమె మరణశిక్ష అమలును యెమెన్ వాయిదా వేసినట్లు భారత విదేశాంగ శాఖ వర్గాలు వెల్లడించాయి. గతంలో నిర్ణయించిన ప్రకారం.. జులై 16న ఈ శిక్ష అమలుచేయాల్సి ఉండగా.. చివరి క్షణంలో స్థానిక అధికారులు దీన్ని నిలిపివేసినట్లు- సమాచారం. ఈ కేసు మొదలైనప్పటి నుంచి నిమిష ప్రియకు అన్నివిధాలా సాయం చేసేందుకు భారత ప్రభుత్వం ప్రయత్నిస్తూనే ఉంది. నిమిష కుటుంబం.. బాధిత కుటుంబం పరస్పర అంగీకారానికి వచ్చి కేసును పరిష్కరించుకునేలా కొంత సమయం ఇచ్చేలా ప్రయత్నాలు చేశాం. స్థానిక జైలు అధికారులు, ప్రాసిక్యూటర్ ఆఫీసుతో నిరంతరం సంప్రదింపులు జరిపాం. అవి ఫలించి మరణశిక్ష



అమలును వాయిదా వేసేందుకు యెమెన్ అధికారులు అంగీకారం తెలిపారని విదేశాంగ శాఖ వర్గాలు వెల్లడించాయి. ఈ కేసులో బ్లడ్ మనీ తీసుకునేలా బాధిత కుటుంబాన్ని ఒప్పించేందుకు మత గురువు కాంతాపురం ఏపీ అబూబకర్ ముస్లియార్ సంప్రదింపులు జరిపిన సంగతి తెలిసిందే. ఆ చర్చలు కూడా సానుకూలంగా జరుగుతున్నట్లు సమాచారం. బాధిత కుటుంబానికి ఒక మిలియన్ డాలర్ల (దాదాపు రూ. 8. 6కో) క్షమాధనాన్ని ఇచ్చేందుకు నిమిష ప్రియ కుటుంబం సిద్ధమైంది. ఇందుకు వారు అంగీకరిస్తే.. నిమిష ప్రియకు మరణశిక్ష తప్పే అవకాశం ఉంది. ఉరికి కేవలం కొన్ని గంటలు మాత్రమే మిగిలి ఉన్న క్రమంలో మోడీ సర్కార్ చేసిన ప్రయత్నాలు ఫలించి ఉరితీతు తాత్కాలికగా వాయిదా వేశారు. నిమిష కుటుంబం మాత్రం నిమిషను రక్షించుకోవడానికి ప్రయత్నాలు చేస్తూనే ఉంది. ఉన్న ఒకదారి అగమ్యగోచరంగా మారింది. హతుడి కుటుంబం అడిగినంత డబ్బు ఇవ్వగలిగితే.. చివరి నిమిషంలోనైనా నిమిషకు ఉరి తప్పే అవకాశం ఉంది. కొన్ని నెలల క్రితమే నిమిష ప్రియ కుటుంబం బ్లడ్ మనీ కింద 10 లక్షల డాలర్లు సిద్ధం చేసుకుంది. అయితే, నిమిష కుటుంబానికి, హతుడి కుటుంబానికి మధ్యవర్తిత్వం వహించిన లాయర్ దెబ్బ కొట్టాడు. పెద్ద మొత్తంలో ఫీజు డిమాండ్ చేశాడు. తన ఫీజు చెల్లించే వరకు బ్లడ్ మనీ చర్చలు జరపనని తేల్చి చెప్పాడు. దీంతో ఎప్పుడో పూర్తి కావాల్సిన బ్లడ్ మనీ వాయిదా పడింది. ప్రస్తుతం నిమిష ప్రియ కుటుంబం తరపున శామ్యుయెల్ జెరోమ్, షేక్ హబీబ్ హుమర్‌లు మధ్యవర్తిత్వం వహిస్తున్నట్లు సమాచారం. 10 లక్షల డాలర్లు వెంటనే ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని నిమిష కుటుంబం.. హతుడి కుటుంబానికి చెప్పిందని సమాచారం.

## బాపురంలో ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాలు.



**ఆంధ్ర ప్రగతి ఆలూరు జూలై 15:** తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో హాలహర్వి మండలం, బాపూరం గ్రామంలోని శ్రీ రామాలయం నందు ధార్మిక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. మొదటిరోజు సుంకయ్య స్వామిచే శ్రీమద్రామాయణంపై ధార్మిక ప్రవచనం, స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు జరిగాయి. ధార్మిక వ్యాప్తిలో భాగంగా బాపురం నందు ఏర్పాటు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. శుక్రవారం గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు, శనివారం వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భాగ్యమ్మ, ఎంపిటిసి సభ్యులు ప్రహ్లాద రెడ్డి, శ్రీరామాలయం కమిటీ అధ్యక్షులు, ప్రభుత్వ ఉపాధ్యాయులు బసవరాజు, ప్రధాన కార్యదర్శి చిదానంద, కోశాధికారి పార్థన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# చేపలవేటలో శిక్షణ

## దరఖాస్తులకు ఆహ్వానం

విజయవాడ,**జూలై 15 ఆంధ్ర ప్రగతి**బాదంపూడిలో గల దేశీయ జల మత్స్య సంవర్ధన శిక్షణా కేంద్రంలో చేపల వేటలో శిక్షణ ఇవ్వనున్నారు. శిక్షణ పొందే అభ్యర్థులు తమ పేరు, చిరునామా, పుట్టిన తేదీ విద్యార్హతలు అనుభవము మొదలగు వివరాలు తెలుపుతూ ధరఖాస్తులను ఈ నెల 25వ తేదీలోగా సమర్పించాలి. దీనిని మత్స్యశాఖ సహాయ సంచాలకులు, బాదంపూడి, ఉంగుటూరు మండలం, ఏలూరు జిల్లా వారికి చేరే విధంగా పంపవలసిందిగా జిల్లా మత్స్య శాఖ అధికారి బి. నరసయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ?శిక్షణ పొందుటకు ఆంధ్రప్రదేశ్ కోస్తా జిల్లాలోని, మత్స్యకారులు, యువకులు, జాలరులు, సహకార సంఘముల సభ్యులు చేపల పెంపకం నందు ఆసక్తి కలిగిన ఇతరులు, షెడ్యూల్డ్ కులములు మరియు షెడ్యూల్డ్ తెగలకు చెందిన వారు అర్హులు. ఉపకార వేతనము లేకుండా 20 సీట్లు కలవు, ఇంటర్వ్యూలు 29 న ఉదయం 11.00 గంటలకు మత్స్య శాఖ సహాయ సంచాలకులు, బాదంపూడి వారి కార్యాలయములో నిర్వహించబడును. ఇంటర్వ్యూలో ఎంపికైన వారి పేర్లు అదే రోజు సాయంత్రం 4.00 గంటల తర్వాత కార్యాలయము నోటీసు బోర్డులో ఉంచుతారు. మూడు మాసముల శిక్షణా కాలము ఆగస్ట్ 1నుండి అక్టోబర్ 31 వరకు ఉంటుంది. శిక్షణా కాలములో మత్స్య క్షేత్రములు మరియు రిజర్వాయర్లల్లో చేపలు పెంపకము గురించి బోధన మరియు ప్రాక్టికల్ తో కూడిన కోర్సు భోదించబడును. శిక్షణాంతరము పరీక్షలు నిర్వహించి, ఉత్తీర్ణులైన విద్యార్థులకు సర్టిఫికెట్లు- అందించబడును. 5 వ తరగతి ఆ పైన చదువుకున్న వారికి ప్రాదాన్యత, తెలుగులో చదడం, రాయడం తెలిసిన వారికి కూడా అవకాశము ఇవ్వబడుతుంది. 18-30 సంవత్సరములు మధ్య వయస్సు గల వారు అర్హులు, వారి అర్హతలు ఎంపిక కమిటీ- ప్రత్యేక పరిగణనలో వయస్సు పరిమితిని సడలించవచ్చును. సహాయ పరిశీలకులు మత్స్యశాఖ హోదాకు తగ్గకుండా మత్స్యశాఖ అధికార్ల నుండి పొందిన అనుభవం గల సర్టిఫికెట్లు- దరఖాస్తుతో జతపరిచి పంపవలయును. అభ్యర్థి బయోడేటాలు స్వదస్తూరి లేదా -టైప్ చేసిన దరఖాస్తులు గానీ 25వ తేదీ లోగా కార్యాలయానికి పంపాలి..

# ఉక్కు పరిశ్రమల ఏర్పాటుకు అడుగేయాలి

### నిరుద్యోగ యువతకు భరోసా కల్పించాలి

కడప,,**జూలై 15 ఆంధ్ర ప్రగతి** స్థానిక వనరులతో పరిశ్రమలు స్థాపిస్తే తప్ప దేశంలో లక్షలాదిగా ఉన్న నిరుద్యోగ యువతకు ఉపాధి దక్కదు. కడప, బయ్యారం ఉక్కు కర్మాగారాల ఏర్పాటు విషయంలో మరోమారు ఆలోచన చేయాల్సిఉంది. అలాగే స్థానికంగా లభ్యమవుతున్న ముడిసరుకుని విదేశాలకు తరలించకుండా అడ్డుకోవాలి. కడప, బయ్యారం ఉక్కు కర్మాగారాల ఏర్పాటు సాధ్యం చేయాల్సిన అవసరం ఉంది. ఇంకా కాలయాపన చేయడం వల్ల ఎందరో యువత ఆశలను దెబ్బతీశారు. అనంతపురం, కడప, కర్నూలు జిల్లాల్లో అపారమైన ఇనుప ఖనిజ నిల్వలున్నాయనీ, అనంతపురం గనుల ఖనిజం నాణ్యత ఎక్కువనీ మెకాన్ సంస్థగతంలోనే నిర్ధారించింది. కడప ఉక్కు కర్మాగారానికి ఆ ఖనిజ నిక్షేపాలను కేటాయిస్తామని రాష్ట్ర ప్రభుత్వం సంసిద్ధతనూ తెలిపింది. వీటన్నిటి ఆధారంగా కడప ఉక్కు కర్మాగార ఏర్పాటు సాధ్యమేనని మెకాన్ సంస్థ సమర్పించిన ప్రాథమిక నివేదికలో పేర్కొంది. ఇలాంటి విషయాల్లో కాలయాపన చేసి చివరికి చేతులెత్తేయడం ద్వారా బృహత్తర లక్ష్యాన్ని దెబ్బతీయడం కాకా మరోటి కాదు. ఇలా చేయడం ద్వారా నిరుద్యోగ యువతకు ఉన్న అవకాశాలను దెబ్బతీయడం తప్ప మరోటి కాదు. సామాన్య ప్రజలనేగాక న్యాయ వ్యవస్థనూ మోడీ సర్కారు పక్కదారి పట్టించందనే అనుకోవాలి. కడప ఉక్కు విషయంలో మోసాన్ని రాష్ట్ర ప్రజలు ముక్త కంఠంతో నిరసిస్తున్నారు. కడప ఉక్కుపట్ల కేంద్రం ఎంత ప్రతికూలంగా వుందో స్పష్టమవుతోంది. వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక నిధులు మూడేళ్లు మాత్రమే ఇచ్చి, తర్వాత నిలిపివేసింది. పోర్టు ఏర్పాటుకూ తిలోదకాలిచ్చింది. సంకుచిత స్వార్థ రాజకీయ ప్రయోజనాలకు విరుద్దంగా అభివృద్ధి సాగాలి. అప్పుడే ఉక్కు పరిశ్రమల ఏర్పాటు సాకారం కాగలదని స్థానిక లెఫ్ట్ నేతలు వాదిస్తున్నారు.

# పరామర్శల పేరుతో దండయాత్ర

### జగన్ తీరు దారుణం: మంత్రి సత్యకుమార్



విశాఖపట్టణం,,**జూలై 15 ఆంధ్ర ప్రగతి** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు, ఆ పార్టీ చీఫ్ వైఎస్ జగన్‌పై మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. విశాఖ పర్యటనలో ఆయన మాట్లాడుతూ.. వైసీపీ అబ్బద్ధాలను ప్రచారం చేయడంలో ఆరి తేరిందన్నారు.. వాళ్ల భాష, పరామర్శలు రాష్ట్ర ప్రజలు అంతా చూస్తున్నారన్న ఆయన.. వేలాది మందితో వెళ్లి చేసేది పరామర్శా? లేక దండ యాత్రో.. వాళ్లే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.. వైఎస్ జగన్.. వెళ్లిన ప్రతీసారీ దురదృష్టకర ఘటనలు జరుగుతున్నాయి... కొట్లాటలు, రాళ్ల దాడులు చేయడం, వికృతమైన భాష వాడటం.. లేదంటే కార్యకర్తలను కార్లతో తొక్కించి చంపేయడం కనిపిస్తోందని ఫైర్ అయ్యారు..ఇక, చంపేసిన తర్వాత పశ్చాతాపం కూడా లేకుండా..? మా కార్యకర్తె కదా.. మీకేమీ నొప్పి అని అడుగుతున్నారు అంటూ వైసీపీపై మంత్రి సత్యకుమార్ ధ్వజమెత్తారు.. పరిహారం ఇచ్చాం కనుక మీకేమీ సంబంధం అనేది బాధ్యతా రాహిత్యం అవుతుందన్నారు.. ఇది ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ మానసిక ధోరణికి నిదర్శనం అన్నారు.. మరోవైపు, ఏజెన్సీ ప్రాంతంలో ఫీడర్ అంబులెన్సులు పునరుద్ధరణ చేస్తున్నాం... 860 బైక్ ల ద్వారా వైద్య సేవలు అందించేందుకు టెండర్లు పిలుస్తున్నామని వెల్లడించారు.

-----------------

# బైరెడ్డి సిద్ధార్థ రెడ్డిపై జేసీ ప్రభాకర్ రెడ్డి ఫైర్



వైసీపీ నేత బైరెడ్డి సిద్ధార్థ రెడ్డిపై టీడీపీ నేత జేసీ ప్రభాకర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పాదయాత్ర సందర్భంగా పెద్ద పప్పూరులో జేసీ ప్రభాకర్ రెడ్డిని ఉద్దేశించి సిద్ధార్థ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై జేసీ స్పందిస్తూ... నీలాంటి బచ్చా లీడర్లు ఎంతో మంది వచ్చి వెళ్లిపోయారని ఎద్దేవా చేశారు. రప్పా రప్పా కాదు... రాత్రిపూట కన్ను ఎగరేస్తే ఎలా ఉంటుందో నీకు తెలుస్తుందని జేసీ వార్నింగ్ ఇచ్చారు. నువ్వు మాట్లాడే భాష మేం కూడా మాట్లాడగలం, నీకంటే ఎక్కువ బూతులు మాట్లాడగలమని చెప్పారు. కానీ, ఆ భాష తాము మాట్లాడితే ప్రజలు ఒప్పుకోరని అన్నారు. పొగరు తగ్గించుకుని మంచిగా ఉండాలని హితవు పలికారు. నీకు మంచి భవిష్యత్తు ఉంది, దాన్ని కాపాడుకో అని సూచించారు.

# మైనారిటీల పురోభివృద్ధికి విస్తృత చర్యలు.!

**సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి. -రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడి.**

**కేంద్ర పథకాల సమర్థ వినియోగం, హజ్ - 2026, వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ, ఉపాధి రుణాలు పై మంత్రి ఫరూక్ సమీక్ష.**



**ఆంధ్ర ప్రగతి అమరావతి జులై 15:**
లిరాష్ట్రంలోని మైనారిటీ వర్గాల పురోభివృద్ధి కి ప్రణాళికా బద్దంగా కూటమి ప్రభుత్వం విస్తృత చర్యలు చేపట్టి ముందుకు సాగుతున్నట్లు రాష్ట్ర న్యాయ,మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. మంగళవారం వెలగపూడి సచివాలయంలోని మూడవ బ్లాక్ లో మైనారిటీ మంత్రిత్వ శాఖ పేషీ కార్యాలయంలో మైనారిటీ శాఖ కార్యదర్శి సిహెచ్ శ్రీధర్, వివిధ విభాగాల ఉన్నతాధికారులతో మంత్రి ఫరూక్ సమీక్ష చేశారు. మైనారిటీ సంక్షేమ శాఖ ద్వారా చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల పురోగతి, వివిధ భవనాల నిర్మాణ పనుల పూర్తికి నిధుల వినియోగం, ప్రధాన మంత్రి విరాసత్ క సంవర్దన్ ( పీఎం వికాస్ ), ప్రధానమంత్రి జన్ వికాస్ కార్యక్రమం ( పీఎంజేవీకే ), జాతీయ మైనారిటీల అభివృద్ధి ఆర్థిక సంస్థ ( ఎన్ ఎం డి ఎఫ్ సి ) పథకాల ద్వారా రాష్ట్రానికి వచ్చే నిధుల వినియోగం, హజ్ -2026 యాత్రకు తీసుకొనే ముందస్తు చర్యల ప్రణాళిక,వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ, పురోభివృద్ధికి చర్యలు, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి రుణాల పంపిణీ, తదితర అంశాలపై మైనారిటీ సంక్షేమ శాఖ విభాగాలు ఏ విధంగా ముందుకు సాగుతున్నాయన్న విషయాలపై మంత్రి ఫరూక్ సుదీర్ఘంగా సమీక్ష చేశారు. మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండి యాకుబ్ భాష,వక్ఫ్ బోర్డు సీఈవో మహమ్మద్ అలీ, క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ మేనేజర్ లు తదితరులు తమ విభాగాల పరిధిలో అమలవుతున్న, తీసుకుంటున్న చర్యలను మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ హజ్ యాత్రకు రాష్ట్రం నుండి వెళ్లిన 1618 మంది యాత్రికులకు కూటమి ప్రభుత్వం నేతృత్వంలో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. హజ్ యాత్రలో సౌకర్యాల కల్పన పర్యవేక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఇన్ స్పెక్టర్లను పంపి , హైదరాబాద్, బెంగళూరు ఎంబార్ కేషన్ సెంటర్ల ద్వారా వెళ్లిన యాత్రికులందరూ విజయవంతంగా యాత్ర ముగిసేలా ప్రభుత్వం నిరంతరంగా పర్యవేక్షించిందని తెలిపారు. హజ్ -2026 కు అవసరమైన అన్ని ముందస్తు చర్యలకు వెంటనే శ్రీకారం చుట్టాలని అధికారులను మంత్రి ఆదేశించారు. రాష్ట్రంలోని మైనారిటీల సంక్షేమానికి సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్న విషయానికి అనుగుణంగా మైనారిటీ అనుబంధ సంక్షేమ విభాగాలన్నీ పనిచేయాలని ఆదేశించారు. కేంద్ర మైనారిటీ పథకాలను కూడా సమర్థవంతంగా వినియోగించుకునే%శీ%దుకు సమన్వయంతో ముందుకు సాగాలని పేర్కొన్నారు . మైనార్టీల ఆర్థిక ఉన్నతి కోసం, స్వయం ఉపాధి కల్పన కోసం నైపుణ్య అభివృద్ధి శిక్షణతో పాటు, సరళీకృతమైన విధానాలతో రుణాలను బ్యాంకుల ద్వారా అందించడం, రాయితీకి సంబంధించిన అంశాలపై అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఫరూక్ అధికారులను ఆదేశించారు. వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు ప్రభుత్వం అన్ని చర్యలను అమలు చేయడం జరుగుతుందని, అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవడంతోపాటు, ఉన్న ఆస్తులను ఏ విధంగా వినియోగించుకొని అభివృద్ధి, ఆదాయం సమకూరేలా తీసుకునే చర్యలపై మైనారిటీ సంక్షేమ, అనుబంధ విభాగాల అధికారులకు మంత్రి ఫరూక్ దిశా నిర్దేశం చేశారు.

# బట్టు గారు తిరిగి వస్తున్నారు జగన్..!



**ఆంధ్ర ప్రగతి అమరావతి జూలై 15:**
వైసీపీ హయాంలో జగన్ ప్రభుత్వానికి చుక్కలు చూపించి%ా% చట్టాన్ని పరిచయం చేసి.. మొట్టికాయలు వేసిన న్యాయమూర్తి.. జస్టిస్ బట్టు దేవానంద్. 2020 జనవరి 13 నుంచి ఏపీ హైకోర్టు న్యాయమూర్తిగా పని చేసిన ఆయన 2023 ఏప్రిల్ 10న మద్రాస్ హైకోర్టుకు బదిలీ అయ్యారు. వాస్తవానికి బట్టును బదిలీ చేయించింది కూడా జగనే అనే ప్రచారం ఉంది. అప్పట్లో బట్టు బదిలీని వ్యతిరేకిస్తూ న్యాయవాదులు రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమించారు. అయితే ఇప్పుడు ఆయన తిరిగి ఏపీకి వస్తున్నారు. ఏపీ హైకోర్టు న్యాయమూర్తిగా తిరిగి బట్టును నియమిస్తూ.. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉత్తర్వులు జారీ చేశారు. ఈ క్రమంలో మద్రాస్ హైకోర్టులో జస్టిస్ బట్టు రిలీవ్ కావడంతోనే ఏపీలో బాధ్యతలు తీసుకుంటారు. ఈ పరిణామం వైసీపీ నాయకులకు మింగుడుపడడం లేదు. ఎందుకంటే.. చట్టం, న్యాయం ప్రకారం.. ముక్కుసూటిగా వ్యవహరించే న్యాయమూర్తుల్లో జస్టిస్ బట్టు ముందుంటారని న్యాయ వర్గాలు చెబుతాయి. ఆయన పనితీరు. ఇచ్చిన తీర్పులు కూడా అలానే ఉన్నాయి. ఈ నేపథ్యంలో వైసీపీ చేస్తున్న దూకుడు ప్రవర్తనకు, యాగీకి.. ఇక పై చెక్ పడనుందని న్యాయనిపుణులు చెబుతున్నారు. అయితే కేసులు ఆయన సమక్షానికి వెళ్తేనే చట్టం ప్రకారం ఏదైనా చేయగలరని అంటున్నారు. ఈ సందర్భంగా గతంలో జస్టిస్ బట్టు ఇచ్చిన తీర్పులు, వైసీపీ ప్రభుత్వం పై చేసిన వ్యాఖ్యలను వారు గుర్తు చేసుకుంటున్నారు. పక్కా నిఖార్సుగా వ్యవహరించే న్యాయమూర్తిగా జస్టిస్ బట్టు దేవానంద్ పేరు తెచ్చుకోవడం గమనార్హం.

**గతంలో ఇచ్చిన తీర్పులు, చేసిన వ్యాఖ్యల్లో కొన్ని..**
సచివాలయాలకు వైసీపీ జెండా రంగులు వేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. చట్ట ప్రకారం.. ప్రభు త్వ నిధులను దుర్వినియోగం చేసేందుకు సహకరించిన అధికారులపై ఫైన్లు వేశారు.
డాక్టర్ సుధాకర్‌ను నడిరోడ్డు పై రెక్కలు విరిచి కట్టి పోలీసులు అరెస్టు చేయడాన్ని తప్పుబట్టారు. ఈ కేసును తీవ్రంగా పరిగణిస్తున్నట్టు తెలిపారు. పోలీసులకు వారెంట్లు జారీ చేశారు.
అమరావతి రాజధాని రైతులు తీవ్ర కష్టాలు పడుతున్నారని ప్రైవేటుగా ఆయన సంభాషించారు.
మూడు రాజధానుల బిల్లు అమలును తొలుత నిలిపివేశారు.
ఎక్కడ ఏ వేదిక దొరికినా వైసీపీ సర్కారు లోపాలను పరోక్షంగా ఎత్తి చూపించేవారు.
"మా అమ్మాయి ఢిల్లీలో చదువుతోంది. మీ రాజధాని ఏది? అని అక్కడివారు అడిగితే చెప్పుకోలేక పోయింది. ఇదీ దుస్థితి" అని ఢిల్లీలోని ఓ కార్యక్రమంలోనే ఆయన వ్యాఖ్యానించారు.

# నేటి జలశక్తి మంత్రి భేటీ ఉంటుందా?

**జలవివాదాలపైనే తెలంగాణ ఫోకస్**
**బనకచర్లపై ఎపి ప్రభుత్వం పట్టు**
**తెలంగాణ లేఖతో సమస్య జటిలం**



న్యూఢిల్లీ/హైదరాబాద్,,**జూలై 15 ఆంధ్ర ప్రగతి**
ఎన్‌డిఎలో భాగస్వామిగా ఉన్న చంద్రబాబు కేంద్రంపై పరోక్షంగా ఒత్తిడిపెంచి ఒక్కో పనిని సానుకూలం చేసుకుంటున్నారు. ఈక్రమంలో బనకచర్లపై తెలంగాణను ఒప్పించేందుకు కేంద్రంతో భేటీ ఏర్పాటు చేయించారు. ఈ క్రమంలో బనకచర్లపై నేరుగా చర్చ అని చెప్పకుండా జలవివాదాలపై అంటూ..కేంద్రమంత్రి పాటిల్ ఇరు రాష్ట్రాల సిఎంల భేటీకి నేడు ఆహ్వానించారు. అయితే ఈ ఎత్తుగడను ముందే పసిగట్టిన తెలంగాణ ఈ భేటీలో జలవివాదాలు తప్ప బపనకచర్లపై చర్చుండరాదని మెలికపెట్టి లేఖ రాసింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల మధ్య నెలకొన్న జల వివాదాల పరిష్కారంలో కృష్ణా, గోదావరి జలాల గురించి మాత్రమే చర్చించాలని కేంద్రానికి తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇది చేయకుండా కేవలం బనకచర్లపై చర్చించడం కుదరదని తేల్చిచెప్పింది. దీంతో కేంద్రం ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులను చర్చకు ఆహ్వానించిన క్రమంలో ఈ సమావేశం ఉంటుందా లేదా అన్నది అనుమానంగా మారింది. ఇరు రాష్ట్రాల మధ్యజలవివాదాల పరిష్కారం కోసం అంటూ బుధవారం తెలంగాణ, ఎపి సిఎంలు కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సిఆర్ పాటిల్‌తో సమావేశం కానున్నట్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో కేంద్రానికి తెలంగాణ సర్కార్ లేఖ రాసింది. సమావేశంలో బనకచర్లపై చర్చించాలని ఎపి సింగిల్ ఎజెండా ఇచ్చింది. అయితే నేటి భేటీలో బనకచర్లపై చర్చ అవసరం లేదని తెలంగాణ ప్రభుత్వం తన లేఖలో పేర్కొంది. కృష్ణాపై పెండింగ్ ప్రాజెక్టులకు అనుమతులను ప్రభుత్వం అజెండాగా ప్రతిపాదించింది. పాలమూరు, డిండి ప్రాజెక్టులకు జాతీయహోదాను ప్రభుత్వం అజెండాగా పంపించింది. ఇచ్చంపల్లి ప్రాజెక్టును కేంద్రం చేపట్టాలని ప్రభుత్వం కోరింది. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై చర్చించేందుకు కేంద్ర జలశక్తి శాఖ నుంచి తెలుగు రాష్ట్రాల సీఎంలకు పిలుపు వచ్చిన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసింది. ఏపీ ఇచ్చిన బనకచర్ల అజెండాపై అభ్యంతరం తెలిపింది. కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన జరిగే నేటి సమావేశంలో బనకచర్లపై చర్చ అవసరం లేదని తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు విషయమై ఆంధప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబునాయుడు, రేవంత్‌రెడ్డిలతో కేంద్ర జలశక్తిశాఖ మంత్రి సీఆర్ పాటిల్ ఈ నెల 16న బుధవారం సమావేశం కావాలని నిర్ణయించారు. ఈ మేరకు జలశక్తిశాఖ ఇరు రాష్ట్రాలసీఎంల కార్యాలయాలు, సీఎస్‌లకు సమాచారం పంపించింది. ఢిల్లీలోని జలశక్తిశాఖ ప్రధాన కార్యాలయం శ్రమశక్తి భవన్‌లో మధ్యాహ్నం 2.30 గంటలకు సమావేశం జరుగుతుంది. ఈ అంశంతోపాటు- రాష్ట్రాల తరఫున మాట్లాడాల్సిన ఇతర ఎజెండా పాయింట్లు- ఏమైనాఉంటే వెంటనే పంపాలని జలశక్తిశాఖ కోరింది. సమావేశంలో బనకచర్లపై చర్చించాలని ఏపీ ప్రభుత్వం సింగిల్ అజెండా ఇచ్చింది. వాస్తవానికి ఈ నెల 11న సమావేశం నిర్వహించాలని నిర్ణయించి ముఖ్యమంత్రుల సమయం కోరినా, సానుకూల స్పందన రాకపోవడంతో 16వ తేదీకి వాయిదావేశారు. ఈ తేదీన హాజరుకావడానికి ఇద్దరు ముఖ్యమంత్రులు అంగీకరించినట్లు- తెలిసింది. కృష్ణా నదిపై పెండింగ్ ప్రాజెక్టులకు అనుమతులను అజెండాగా ప్రతిపాదించింది. పాలమూరు, దిండి ప్రాజెక్టులకు జాతీయహోదా, ఇచ్చంపల్లి ప్రాజెక్టును కేంద్రం చేపట్టాలని, తుమ్మడిహెట్టి వద్ద ప్రాణహిత ప్రాజెక్టుకు 80 టీఎంసీలు కేటాయించాలని అజెండాగా పంపించింది. 200 టీఎంసీల వరద జలాల వినియోగానికి కొత్త ప్రాజెక్టు నిర్మించాలని తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించింది. బనకచర్లకు ఎలాంటి అనుమతులు లేవని, చట్టాలు, -ట్రైబ్యునల్ తీర్పుల ఉల్లంఘన జరుగుతోందని లేఖలో ప్రస్తావించింది. గోదావరి-బనకచర్ల లింక్ ప్రాజెక్టుపై చర్చించడం అనుచితమని పేర్కొంది. ఇలాంటి చర్యలతో కేంద్ర ప్రభుత్వ నియంత్రణ సంస్థలపై నమ్మకం పోతుందని తెలిపింది.
ఏపీ పునర్విభజన చట్టం మేరకు కొత్త ప్రాజెక్టులు, జల వివాదాలకు సంబంధించిన అంశాలను కేంద్ర జలశక్తి మంత్రి ఛైర్మన్‌గా, రెండు రాష్ట్రాల సీఎంలు సభ్యులుగా గల ఎపెక్స్ కౌన్సిల్‌లో చర్చించాల్సి ఉంది. గత పదేళ్లలో రెండు సమావేశాలు జరిగాయి. ఇటీవల ఏపీ ప్రభుత్వం గోదావరి వరద జలాలను వినియోగించు కొనేందుకు బనకచర్ల ప్రాజెక్టును ప్రతిపాదించింది. ఈ ప్రాజెక్టును తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. సీఎం రేవంత్‌రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ ఇప్పటికే ఢిల్లీలో కేంద్రమంత్రిని కలిసి అభ్యంతరం వ్యక్తంచేశారు. పర్యావరణ అనుమతులు, కేంద్ర జలసంఘం నుంచి అనుమతులు ఇవ్వొద్దంటూ లేఖలు రాశారు. గోదావరి-బనకచర్ల వల్ల తెలంగాణలోని ప్రాజెక్టులకు అన్యాయం జరుగుతుందని తెలంగాణ గట్టిగా వాదన వినిపిస్తున్న నేపథ్యంలో కేంద్రమంత్రితో జరిగే సమావేశం ప్రాధాన్యం సంతరించుకొంది. అయితే తాజా పరిణామాల నేపథ్యంలో ఈ భేటీ ఉంటుందా అన్న అనుమానాలు వస్తున్నాయి.

# క్రికెటర్ యశ్ దయాల్‌ను అరెస్టు చేయకండి. స్టే ఇచ్చిన అలహాబాద్ హైకోర్టు



ప్రయాగ్‌రాజ్: క్రికెటర్ యశ్ దయాల్‌కు ఊరట లభించింది. అతన్ని అరెస్టు చేయవద్దు అని అలహాబాద్ హైకోర్టు స్టే ఇచ్చింది. ఓ మహిళను లైంగికంగా వేధించినట్లు ఆ ఐపీఎల్ క్రికెటర్‌పై కేసు నమోదు అయిన విషయం తెలిసిందే. ఐపీఎల్‌లో ఆర్సీబీ తరపున యశ్ దయాల్ ఆడుతున్నాడు. తదుపరి విచారణ వరకు అతనిపై ఎటువంటి చర్యలు తీసుకోవద్దు అని కోర్టు తన ఆదేశాల్లో పేర్కొన్నది. ఈ విషయాన్ని అతని తరపు న్యాయవాది గౌరవ్ త్రిపాఠి పేర్కొన్నారు.జస్టిస్ సిద్ధార్థ వర్మ, అనిల్ కుమార్‌తో కూడిన ధర్మాసనం ఈ ఆదేశాలను పాస్ చేసింది. ఎఫ్ఐఆర్‌ను సవాల్ చేస్తూ క్రికెటర్ దయాల్ పిటీషన్ దాఖలు చేశాడు. 27 ఏళ్ల క్రికెటర్‌పై జూలై ఆరో తేదీన పిటీషన్ నమోదు అయ్యింది. ఘజియాబాద్ జిల్లాలోని ఇందిరాపురం పోలీసు స్టేషన్‌లో కేసు రిజిస్టర్ చేశారు. భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ 69 (మోసపూరితంగా, లైంగికంగా వేధించడం) కింద కేసు బుక్ చేశారు. పెళ్లి చేసుకుంటానని చెప్పి ఓ మహిళను శృంగారపరంగా వాడుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆ ఇద్దరూ అయిదేళ్ల క్రితం కలుసుకున్నారు. కానీ దయాల్ ప్రతిసారి పెళ్లిని వాయిదా వేస్తూ వచ్చారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆ క్రికెటర్ మరో అమ్మాయితో తిరుగుతున్నట్లు సదరు మహిళ ఫిర్యాదులో వెల్లడించింది. ముఖ్యమంత్రి ఆన్‌లైన్ గ్రీవియన్స్ పోర్టల్‌కు జూన్ 21వ తేదీన ఆమె ఫిర్యాదు అందింది.

# యూజర్లకు గుడ్‌న్యూస్.. త్వరలో కొత్త సపోర్ట్ చాట్ ఫీచర్‌ను తీసుకురానున్న వాట్సాప్



ఐఓఎస్ యూజర్లకు వాట్సాప్ మరో కొత్త ఫీచర్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. స్పెషల్ సపోర్ట్ చాట్ ద్వారా ఏఐ యూజర్లు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వనున్నది. ఈ కొత్త ఫీచర్ వాట్సాప్ యాప్ తాజా వెర్షన్‌లోకి రాగా.. రాబోయే వారాల్లో మిగతా యూజర్లందరికీ అందుబాటులోకి తీసుకురాబోతున్నది. ఈ సపోర్ట్ చాట్ కోసం మొదట వాట్సాప్ సెట్టింగ్‌లోకి వెళ్లాలి. అందులో హెల్ప్ బటన్‌పై క్లిక్ చేయాలి. అందులో హెల్ప్‌సెంటర్ బటన్‌పై క్లిక్ చేస్తే కాంటాక్ట్ అస్ పై క్లిక్ చేసి యాక్సెస్ చేయెచ్చు. దాంతో యూజర్లు అధికారిక వాట్సాప్ సపోర్ట్ ఖాతా అని సూచించే మెటా వేరిఫైడ్ బ్లూ టిక్‌తో కొత్త చాట్ విండో ఓపెన్ అవుతుంది.ఈ చాట్‌లో యూజర్లు అడిగే ప్రశ్నలన్నింటికీ సమాధానాలు ఇస్తుంది. ఈ సమాధానాలన్నీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మాత్రమే జనరేట్ చేస్తుంది. అయితే, ఈ సమాధానాల్లో కొన్ని తప్పు, లేదా అనుచిత సమాచారం ఉండవచ్చని నోటిఫికేషన్ వస్తుంది. ప్రతి సమాధానం కిందట ఇండికేటర్, టైమ్‌స్టాంప్ సైతం ఉంటుం ది. వినియోగదారులు తమ సమస్యలను నేరుగా టెక్స్ట్ ద్వారా, స్క్రీన్‌షాట్స్‌ల ద్వారా పంచుకోవచ్చు. రెస్పాన్స్ సైతం వేగంగా ఉంటుంది. ప్రతి చాట్‌కు ఒక సపోర్ట్ టికెట్ నెంబరు కూడా ఇస్తారు. ఈ ఫీచర్ తరచుగా అడిగే ప్రశ్నలకు సమాధానం ఇచ్చేందుకుసమాధానాలన్నీ ఆర్టిఫిషియల్ ప్రత్యేకంగా ఉపయోగపడుతుంది. వినియోగదా రుడు మానవ సహాయం కోరితే.. సహాయక సిబ్బంది జోక్యం చేసుకుంటారని పేర్కొంటూ యూజర్లకు ఓ ఆటోమేటెడ్ సందేశం కనిపిస్తుంది.

# 9 పరుగులిచ్చి 6 వికెట్లు తీసిన మిచెల్ స్టార్క్



కింగ్‌స్టన్: వెస్టిండీస్‌తో జరిగిన మూడవ టెస్టులో ఆస్ట్రేలియా 176 రన్స్ తేడాతో గెలిచి సిరీస్‌ను 3-0 తేడాతో కైవసం చేసుకున్నది. రెండో ఇన్నింగ్స్‌లో వెస్టిండీస్ అత్యంత దారుణంగా విఫలమైంది. కేవలం 27 పరుగులకే ఆ జట్టు కుప్పకూలింది. ఆస్ట్రేలియా బౌలర్ మిచెల్ స్టార్క్ చెలరేగిపోయాడు. జమైకా పిచ్‌పై నిప్పులు చెరిగాడు. 9 పరుగులు ఇచ్చి ఆరు వికెట్లను తీసుకున్నాడు. మరో ఆసీస్ పేసర్ బోలాండ్ రెండో ఇన్నింగ్స్‌లో హ్యాట్రిక్ తీసుకున్నాడు. దీంతో టెస్టు క్రికెట్ చరిత్రలోనే వెస్టిండీస్ అత్యల్ప స్కోరుకు ఆలౌటైంది.టెస్టు క్రికెట్‌లో 1955 తర్వాత ఓ జట్టు అత్యల్ప స్కోరుకు నిష్క్రమించింది. గతంలో ఇంగ్లండ్ చేతిలో న్యూజిలాండ్ 26 పరుగులకే ఆలౌటైంది. 2004లో ఇంగ్లండ్ చేతిలో వెస్టిండీస్ 47 రన్స్‌కు ఆలౌటైంది. ఆ తర్వాత మళ్లీ సోమవారం జమైకాలో తక్కువ స్కోరుకు నిష్క్రమించింది. వందో టెస్టు ఆడుతున్న మిచెల్ స్టార్క్ తన స్పీడ్‌తో దుమ్మురేపాడు. 9 రన్స్ ఇచ్చి ఆరు వికెట్లు తీసుకున్నాడు. 15 బంతుల్లోనే అతను అయిదు వికెట్లు తీసుకున్నాడు. చాలా వేగంగా అయిదు వికెట్లను తీసేశాడు. టెస్టు క్రికెట్‌లో 400 వికెట్ల మార్క్‌ను కూడా అతను దాటేశాడు.సబినా పార్క్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా కేవలం 14.3 ఓవర్లలోనే వెస్టిండీస్‌ను ఆలౌట్ చేసింది. ఈ సిరీస్‌లో ఆస్ట్రేలియా పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. బార్బడోస్‌లో జరిగిన మ్యాచ్‌లో 159 రన్స్ తేడాతో, గ్రెనిడాలో జరిగిన మ్యాచ్‌లో 133 రన్స్ తేడాతో నెగ్గింది. దీంతో ఫ్రాంక్ వోరెల్ ట్రోఫీని స్వీప్ చేసింది. ఈ మ్యాచ్‌లో స్టార్క్ హ్యాట్రిక్ మిస్సైనా.. అతని స్థానంలో బోలాండ్ ఆ ఫీట్ అందుకున్నాడు. టెస్టుల్లో హ్యాట్రిక్ తీసిన పదో ఆస్ట్రేలియా బౌలర్‌గా నిలిచాడతను.

# నాలుగు రోజుల నష్టాలకు బ్రేక్ 317 పాయింట్లు సెన్సెక్స్ జంప్.



దేశీయ స్టాక్ మార్కెట్‌లో నాలుగు రోజుల తర్వాత మార్కెట్లు లాభాల్లో ముగిశాయి. జూన్ నెలలో భారత దేశ ద్రవ్యోల్బణం 77 నెలల కనిష్ట స్థాయి 2.1శాతానికి తగ్గింది. ఈ క్రమంలో మార్కెట్‌లో అన్నిరంగాల్లో కొనుగోళ్లు కనిపించాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 82,233.16 ఫ్లాట్‌గా మొదలైంది. ఈ తర్వాత కోలుకొని లాభాల్లోకి దూసుకెళ్లాయి. ఇంట్రాడేలో 82,221.74 పాయింట్ల కనిష్టానికి పెరిగిన సెన్సెక్స్.. గరిష్టంగా 82,743.62 పాయింట్లకు చేరింది. చివరకు సెన్సెక్స్ 317.45 పాయింట్లు పెరిగి 82,570.91 వద్ద ంది. ఇక నిఫ్టీ 113.50 పాయింట్లు పెరిగి 25,195.80 వద్ద ముగిసింది. అన్ని రంగాల సూచీలు ఫార్మా, ఆటో, మీడియా, పీఎస్‌యూ బ్యాంక్, కన్స్యూమర్ డ్యూరబుల్స్, రియాల్టీ 0.5-1 శాతం పెరిగాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు దాదాపు ఒకశాతం పెరిగాయి. హీరో మోటోకార్ప్, సన్ ఫార్మా, బజాజ్ ఆటో, అపోలో హాస్పిటల్స్, శ్రీరామ్ ఫైనాన్స్ నిఫ్టీలో ప్రధానంగా లాభాలను నమోదు చేశాయి.హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, ఎటర్నల్, టాటా స్టీల్ నష్టపోయాయి. విస్తరణ ప్రణాళిక నేపథ్యంలో హీరో మోటోకార్ప్ షేర్లు 5 శాతం పెరిగాయి. ర్యాలీస్ ఇండియా షేర్లు 52 వారాల గరిష్టాన్ని తాకాయి. క్యూ 1లో లాభం దాదాపు రెట్టింపు అయిన విషయం తెలిసిందే. తేజస్ నెట్‌వర్క్స్ షేర్లు క్యూ 1లో నష్టాల నేపథ్యంలో షేర్లు 6 శాతం పడిపోయాయి. యూఎస్ పేటెంట్ సెటిల్‌మెంట్ లెక్సెల్వి ప్రారంభానికి మార్గం సుగమం కావడంతో సన్ ఫార్మా షేర్లు దాదాపు 3శాతం పెరిగాయి. ఈస్ట్ సెంట్రల్ రైల్వే నుంచి ఆర్డర్లతో రైల్‌టెల్ కార్పొరేషన్ షేర్లు 2 శాతం పెరిగాయి. టాటా టెక్నాలజీస్ షేర్లుమిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు జూన్ త్రైమాసికంలో నికర లాభం 5శాతం పెరగడంతో షేర్లు 2 శాతం పెరిగాయి. బీఎస్ ఈలో 140 స్టాక్‌లు 52 వారాల గరిష్ట స్థాయికి చేరాయి. ఇందులో ఆథమ్ ఇన్వెస్ట్‌మెంట్, నిప్పాన్ లైఫ్, హెచ్‌డీఎఫ్ ఏఎంసీ, గాడ్‌ఫ్రే ఫిలిప్స్, జిల్లెట్ ఇండియా, యూటీఐ ఏఎంసీ, పిరమల్ ఎంటర్‌ప్రైజెస్, అనుపమ్ రసాయనన్, లారస్ ల్యాబ్స్, ఈఐడీ ప్యారీ, గ్లోబల్ హెల్త్, సియట్, జేఎం ఫైనాన్షియల్ ఉన్నాయి.

# మూడో టెస్టులో ఓటమికి కారణాలేంటో చెప్పిన శుభ్‌మన్ గిల్ పంత్ గాయం, బుమ్రాపై కీలక అప్‌డేట్ ఇచ్చిన కెప్టెన్



భారత్-ఇంగ్లండ్ మధ్య జరుగుతున్న ఐదు మ్యాచుల టెస్ట్ సిరీస్‌లో లార్డ్స్ టెస్టులో ఆతిథ్య జట్టు 22 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ విజయంతో ఇంగ్లండ్ 1-2 ఆధిక్యంలో నిలిచింది. ఈ మ్యాచ్ తర్వాత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఓటమికి కారణాలు తెలిపాడు. చివరి రోజు విజయంపై తనకు నమ్మకం ఉందని.. అయితే, విజయానికి పెద్ద భాగస్వామ్యం నెలకొల్పాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డాడు. ఈ సందర్భంగా వైస్ కెప్టెన్ రిషబ్ పంత్ గాయంపై అప్‌డేట్ ఇచ్చాడు. గిల్ జట్టు ప్రదర్శనపై హర్షం వ్యక్తం చేశాడు. ప్రదర్శన చూస్తే చాలా గర్వగా ఉందని చెప్పుకొచ్చాడు. 'మ్యాచ్‌లో విజయం సాధిస్తామని చాలా నమ్మకంగా ఉన్నాం. ఎందుకంటే కీలకమైన బ్యాట్స్‌మెన్ ఉన్నారు. టాప్ ఆర్డర్‌లో కొన్ని మంచి భాగస్వామ్యాలు అవసరం. కానీ, మేం అలా చేయలేకపోయాం. మా కంటే ఇంగ్లండ్ మెరుగైన ప్రదర్శన ఇచ్చింది. లక్ష్యం పెద్దదేమీ కాదు. మ్యాచ్‌లో భాగస్వామ్యం కీలకం. రవీంద్ర జడేజా చాలా సీనియర్ ప్లేయర్. అతనికి ఎలాంటి సూచనలు ఇవ్వలేదు. అతను టెయిల్ ఎండ్ బ్యాట్స్‌మెన్ ఆడుతూనే ఉండాలని కోరుకున్నాడు' అంటూ చెప్పుకొచ్చాడు.రవీంద్ర జడేజా ఒంటరి పోరాటం..లార్డ్స్ టెస్టులో టీమిండియా లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో భారత్ 82 పరుగులకు ఏడు వికెట్లు కోల్పోయింది. కానీ, రవీంద్ర జడేజా 181 బంతులు ఎదుర్కొని నాలుగు ఫోర్లు, ఒక సిక్సర్ సహాయంతో 61 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఎనిమిదో వికెట్‌కు నితీశ్ రెడ్డి (13)తో కలిసి 91 బంతుల్లో 30 పరుగులు, జస్ప్రీత్ బుమ్రా (05)తో కలిసి తొమ్మిదో వికెట్‌కు 132 బంతుల్లో 35 పరుగులు, సిరాజ్‌తో కలిసి చివరి వికెట్‌కు 80 బంతుల్లో 23 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పి టీమిండియాకు విజయంపై ఆశలు రేకెత్తించాడు. కానీ, ఓ వైపు ఒంటరి పోరాటం చేసినా జట్టును ఓటమి నుంచి గట్టెక్కించలే కపోయాడు.పంత్, బుమ్రాపై కీలక అప్‌డేట్.. వైస్ కెప్టెన్ రిషబ్ పంత్ మాంచెస్టర్ టెస్టులో ఆడుతాడని గిల్ తెలిపాడు. స్కాన్‌లో పంత్ వేలికి ఎలాంటి పెద్ద గాయం కాలేదని తేలిం దని.. నాలుగో టెస్ట్ వరకు ఫిట్‌గా ఉంటాయని పేర్కొన్నారు. మూడో టెస్ట్ తొలి రోజు రెండవ సెషన్‌లో పంత్ ఎడమ చూపుడు వేలుకు గాయం కావడంతో మైదానం విడిచి వెళ్లాల్సి వచ్చింది. గిల్ మాట్లాడుతూ పంత్ స్కానింగ్ కోసం వెళ్లాడు. అతనికి పెద్దగా గాయం కాలేదు. కాబట్టి మాంచెస్టర్ మ్యాచ్ వరకు సిద్ధమవుతాడని ఆశాభావం వ్యక్తం చేశాడు. నాలుగో టెస్ట్‌కు జస్‌ప్రీత్ బుమ్రా అందుబా టులో ఉంటాడాఅనిప్రశ్నించగా..సమాధానం ఇవ్వలేదు.

# ఢిల్లీలో టెస్లా రెండో షోరూం ఈ నెలాఖరులోనే ప్రారంభం




ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ చెందిన లగ్జరీ ఎలక్ట్రిక్ కార్ల తయారీ దిగ్గజం టెస్లా అధికారికంగా భారత విపణిలోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. ఇవాళ ఉదయం ఆర్థిక రాజధాని ముంబైలో తొలి షోరూంను ప్రారంభించింది. ఇప్పుడు రెండో షోరూం ప్రారంభించేందుకు టెస్లా సిద్ధమైనట్లు తెలుస్తోంది. దేశ రాజధాని ఢిల్లీ లో తన సెకెండ్ షోరూంను తెరవనున్నట్లు సమాచారం.పరిశ్రమ వర్గాల సమాచారం ప్రకారం.. ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీ య విమానాశ్రయానికి సమీపంలో గల ఏరోసిటీలో టెస్లా సెకెండ్ షోరూంను ప్రారంభిచనుంది. ఇందుకోసం వరల్డ్‌మార్క్ కాంప్లెక్స్‌లో 4,000 చదరపు అడుగుల స్థలాన్ని టెస్లా సంస్థ లీజుకు తీసుకున్నట్లు తెలిసింది. పార్కింగ్ సౌకర్యాలుగల ఈ షోరూమ్ స్పేస్‌కుగాను నెలకు రూ.25 లక్షలు అద్దె చెల్లించేలా కంపెనీ ప్రమోటర్, బిలియనీర్ ఎలాన్ మస్క్ డీల్ కుదుర్చుకున్నట్లు తెలిసింది. ఈ నెలాఖరులో ఢిల్లీ షోరూం కూడా ప్రారంభం కానున్నట్లు రియల్ ఎస్టేట్ వర్గాల సమాచారం.ముంబైలో టెస్లా తొలి షోరూం ప్రారంభంటెస్లా (భారత విపణిలోకి అడుగుపెట్టింది. ఇవాళ ఉదయం ముంబై నడిబొడ్డున బాంద్రా కుర్లా కాంప్లెక్స్‌లోని మేకర్ మ్యాక్సిటీ మాల్‌లో టెస్లా తన తొలి షోరూంను గ్రాండ్‌గా లాంఛ్ చేసింది. ఈ ఈవెంట్‌కు మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.4,000 చదరపు అడుగుల స్థలాన్ని టెస్లా సంస్థ లీజుకు తీసుకున్న విషయం తెలిసిందే. ఇక పార్కింగ్ సౌకర్యాలుగల ఈ షోరూమ్ స్పేస్‌కుగాను కంపెనీ ప్రమోటర్, బిలియనీర్ ఎలాన్ మస్క్ నెలకు రూ.35 లక్షల అద్దె చెల్లించనున్నారని తెలిసింది. అద్దె ఏడాదికి 5 శాతం పెంపు ప్రాతిపదికన ఐదేళ్ల కాలానికి యూనివ్‌కో ప్రాపర్టీస్ నుంచి లీజుకి తీసుకుంది. ఈ ప్రాపర్టీ గ్రౌండ్ ఫ్లోర్ దేశీయంగా ఏర్పాటైన తొలి యాపిల్ స్టోర్‌కు దగ్గరగా ఉంటుంది. రెంటల్ అగ్రిమెంట్ ఫిబ్రవరి 27న రిజిస్టరైంది. రూ.2.11 కోట్లు సెక్యూరిటీ డిపాజిట్‌గా కూడా టెస్లా జమ చేసినట్లు సమాచారం.మోడల్ కార్ల అమ్మకాలు.డాలర్లు (భారత కరెన్సీలో రూ.38.63 లక్షలు), చైనాలో 2,63,500 యువాన్ (రూ.31.57 లక్షలు), జర్మనీలో 45,970 యూరోలు (రూ.46.09 లక్షలు)గా ఉన్నాయి. వీటితో పోలిస్తే భారత్‌లోనే ఈ వై మోడల్ ధరలు అధికం కావడం గమనార్హం. దిగుమతి సుంకం, లాజిస్టిక్స్ ఖర్చులే ధర పెరుగుదలకు కారణంగా తెలుస్తోంది.

# లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్‌లో క్రికెట్ జూలై 20, 29 తేదీల్లో మెడల్ మ్యాచ్‌లు

లాస్ ఏంజిల్స్: 2028లో లాస్ ఏంజిల్స్‌లో జరిగే ఒలింపిక్స్ క్రీడల్లో క్రికెట్‌ను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. అయితే ఆ మెగా ఈవెంట్‌కు చెందిన క్రికెట్ మ్యాచ్‌ల షెడ్యూల్‌ను ప్రకటించారు. లాస్ ఏంజిల్స్‌కు 50 కిలోమీటర్ల దూరంలో పొమినా సిటీలో ఉన్న ఫెయిర్‌గ్రౌండ్స్ స్టేడియంలో తొలి మ్యాచ్ ఆడనున్నారు. 2028, జూలై 12వ తేదీన క్రికెట్ మ్యాచ్‌లు ప్రారంభంకానున్నాయి. జూలై 20, 29వ తేదీల్లో మెడల్ మ్యాచ్‌లు ఉంటాయని ఒలింపిక్స్ కమిటీ తెలిపింది. టీ20 ఫార్మాట్‌లో ఒలింపిక్స్ క్రికెట్ నిర్వహించనున్న విషయం తెలిసిందే.మహిళలు, పురుషుల విభాగాల్లో మొత్తం ఆరు జట్లు క్రికెట్ మెడల్ కోసం పోటీపడనున్నాయి. మొత్తం 180 మంది క్రికెటర్లు గేమ్స్‌కు రానున్నారు. 1900 సంవత్సరంలో జరిగిన ఒలింపిక్స్‌లో చివరిసారి క్రికెట్‌ను నిర్వహించారు. ఆ తర్వాత మళ్లీ ఎప్పుడూ ఒలింపిక్స్‌లో క్రికెట్‌కు స్థానం కల్పించలేదు. జూలై 14, 21 తేదీల్లో క్రికెట్ మ్యాచ్‌లు ఉండవు. 1900లో జరిగిన క్రికెట్ టోర్నీలో కేవలం రెండు జట్లు మాత్రమే పోటీపడ్డాయి. మెడల్ కోసం బ్రిటన్, ఫ్రాన్స్ పోటీపడ్డాయి. లాస్ ఏంజిల్స్‌లో పాల్గొనే 12 జట్లలో.. ఒక్కొక్క జట్టుకు 15 మంది సభ్యులను ఎంపిక చేసే అవకాశం కల్పించారు.

# చిన్న నగరాలకు ఐటీ కళ



దేశీయ ఐటీ పరిశ్రమ చూపు చిన్న నగరాలవైపు మళ్లింది. ఇన్నాళ్లూ బెంగళూరు, ఢిల్లీ-ఎన్‌సీఆర్ తదితర సంప్రదాయ ఐటీ హబ్‌లలోనే స్థిరపడుతూ వచ్చిన సాఫ్ట్‌వేర్ రంగం.. రూటు మార్చింది. వరంగల్, విశాఖపట్నం, కోయంబత్తూర్, ఉదయ్‌పూర్, నాగ్‌పూర్ వంటి ద్వితీయ, తృతీయ శ్రేణి పట్టణాల్లో తమ కార్యకలాపాలను ఐటీ కంపెనీలు విస్తరిస్తున్నాయి. ఈ క్రమంలోనే అక్కడ పనిచేసేందుకు ఉద్యోగులనూ పెద్ద ఎత్తున నియమించుకుంటూపోతున్నాయని ప్రముఖ హెచ్‌ఆర్ సేవల సంస్థ టీమ్‌లీజ్ చెప్తున్నది. జెనరేటివ్ ఏఐసహా ఇతర ఎమర్జింగ్ టెక్నాలజీల్లో మైసూరు నగరం ఆకర్షణీయంగా ఉందంటున్నది. ఈ నియామకాల్లో 32 శాతం ఇక్కడే జరిగాయన్నది.జోరుగా రిక్రూట్‌మెంట్స్‌ఈ ఏడాది జనవరి-జూన్‌లో దేశవ్యాప్తంగా ఉన్న టైర్-2, 3 నగరాల్లో ఐటీ నియామకాలు పుంజుకున్నాయి. టీమ్‌లీజ్ తాజా గణాంకాల ప్రకారం ఇక్కడ గతంతో పోల్చితే 50 శాతానికిపైగా వృద్ధి కనిపించడం గమనార్హం.



# అందుకే పుకార్లను నమ్మరాదు : నిధి అగర్వాల్

ఏపీ డిప్యూటీ సీఎం, పవర్ స్టార్ పవన్ కల్యాణ్ తాజా చిత్రం 'హరిహర వీరమల్లు' సినిమా రిలీజ్ డేట్ దగ్గర పడుతోంది. ఈ క్రమంలో, హీరోయిన్ నిధి అగర్వాల్ ప్రమోషన్లలో పాల్గొంటోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో నిధి మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఈ సినిమా షూటింగ్ చాలా టైమ్ తీసుకుందని కొందరు అంటున్నారని... పవన్ కల్యాణ్ పాలిటిక్స్ లో ఉంటూనే సినిమాకు చాలా సమయాన్ని కేటాయించారని చెప్పింది. ఆయన ఎంతో కష్టపడ్డారని తెలిపింది. మూవీకి అంత సీన్ లేదని, అందుకే లేట్ అవుతోందని కామెంట్స్ వచ్చాయని... ట్రైలర్ వచ్చాక వాటికి చెక్ పడిందని నిధి వ్యాఖ్యానించింది. సినిమా అద్భుతంగా ఉందనే కామెంట్లు ఇప్పుడు వస్తున్నాయని... అందుకే పుకార్లను నమ్మరాదని చెప్పింది. మరోవైపు ఈ సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్ ఈ నెల 20న వైజాగ్ లో నిర్వహించనున్నారు.



# జూనియర్ ఎన్టీఆర్, త్రివిక్రమ్ శ్రీనివాస్ సినిమాపై కీలక అప్డేట్ ఇచ్చిన నాగవంశీ

ఎన్టీఆర్, త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్లో ఓ పౌరాణిక చిత్రం రానున్న సంగతి తెలిసిందే. సితార ఎంటర్టైన్ మెంట్స్ బ్యానర్ లో నాగవంశీ ఈ సినిమాను భారీ రేంజ్ లో నిర్మించబోతున్నారు. ఈ సినిమాకు సంబంధించి నాగవంశీ కీలక అప్డేట్ ఇచ్చారు. సీనియర్ ఎన్టీఆర్ ను రాముడిగా, కృష్ణుడిగా చూసిన తనకు జూనియర్ ఎన్టీఆర్ ను దేవుడుగా చూపిస్తున్నాననే ఆనందం ఉందని నాగవంశీ తెలిపారు. ప్రస్తుతం ఈ సినిమా ప్రీప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయని వెల్లడించారు. వెంకటేశ్, త్రివిక్రమ్ సినిమా ఆగస్ట్ నుంచి ప్రారంభమవుతుందని... వచ్చే ఏడాది మధ్యలో తారక్ తో సినిమాను ప్రారంభిస్తామని తెలిపారు. విజయ్ దేవరకొండ ఏం మాట్లాడినా తప్పుగా అర్థం చేసుకుంటున్నారని నాగవంశీ అన్నారు. ఆయనను ప్రేక్షకులు ఎందుకు టార్గెట్ చేస్తున్నారో అర్థం కావడం లేదని చెప్పారు. మరోవైపు జూనియర్ ఎన్టీఆర్, హృతిక్ రోషన్ సినిమా 'వార్ 2' ఆగస్ట్ 14న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ సినిమా గురించి నాగవంశీ మాట్లాడుతూ... ఈ చిత్రంలో తారక్ పరిచయ సన్నివేశం సినిమాకే హైలైట్ గా ఉంటుందని చెప్పారు. తారక్, హృతిక్ ల మధ్య ఫైటింగ్ సీన్ అద్భుతంగా ఉంటుందని... ఆ ఒక్క సీన్ చూసే తాను ఈ సినిమాను తెలుగులో రిలీజ్ చేయాలని నిర్ణయించుకున్నానని తెలిపారు. ఈ చిత్రంలో ఎన్టీఆర్ కేవలం కొన్ని నిమిషాలు మాత్రమే కనిపిస్తారనేది వదంతులు మాత్రమేనని... ఇద్దరికీ సమానమైన నిడివి ఉందని చెప్పారు

# రాజాసాబ్ ఎంట్రీ కోసం అదిరిపోయే ప్లాన్!

ప్రభాస్ నటిస్తున్న 'ది రాజాసాబ్' సినిమాపై మొదట్లో అంతగా అంచనాలు లేకపోయినా, ఇప్పుడు మాత్రం పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ఇటీవల వచ్చిన టీజర్, ఫస్ట్ లుక్ పోస్టర్లు ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించాయి. ప్రభాస్ నయా లుక్‌కి ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. మాస్, కామెడీ, హారర్ కలయికలో దర్శకుడు మారుతి తీస్తున్న ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ పై ఇప్పుడు భారీ బజ్ ఏర్పడింది. ఇప్పటికే ప్రభాస్ కెరీర్‌లో వరుసగా భారీ పాన్ ఇండియా సినిమాలు ఉండగా, వీటన్నిటికీ భిన్నంగా 'ది రాజాసాబ్' డిఫరెంట్ హారర్ సినిమా కావడం విశేషం. ఇందులో నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిధి కుమార్ కథానాయికలుగా నటిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ సంజయ్ దత్ విలన్‌గా కనిపించనున్నారు. థమన్ సంగీతం అందిస్తుండగా, పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తోంది. ఇక తాజా సమాచారం ప్రకారం, ప్రస్తుతం సినిమా షూటింగ్ హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో శరవేగంగా జరుగుతోంది. ప్రభాస్‌పై ఓ కీలక సన్నివేశాన్ని చిత్రీకరిస్తున్నారు. ఈ సన్నివేశం సినిమాకు ముఖ్యమైన భాగమని సమాచారం. త్వరలోనే ప్రభాస్ ఇంట్రడక్షన్ సీన్ కోసం ప్రత్యేకంగా ఒక పాటను కూడా షూట్ చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ పాటకు థమన్ ఓ అదిరిపోయే ట్యూన్ ఇచ్చాడట. అయితే, ఈ ఇంట్రడక్షన్ పాటలో ఓ హీరోయిన్ కూడా కనిపించనుందని టాక్. అంతా ఊహిస్తున్నట్లుగా కరీనా కపూర్, అలియా భట్‌లు మాత్రం ఈ పాటలో లేరట. మరి ఆ హీరోయిన్ ఎవరు? అనేది మాత్రం ఇంకా సస్పెన్స్‌గానే ఉంచారు. ఈ సీక్రెట్ బయటపడ్డాక సినిమాపై మరింత హైప్ ఏర్పడే అవకాశం ఉంది. దర్శకుడు మారుతి ప్రస్తుతం పూర్తిగా సినిమా మీదే ఫోకస్ పెట్టి, త్వరగా షూటింగ్ పూర్తి చేసి డిసెంబర్ 5న రిలీజ్ చేయాలని చూస్తున్నాడు. ఆల్రెడీ వాయిదాలు వచ్చిన నేపథ్యంలో ఈసారి జాప్యం లేకుండా పూర్తి చేయాలనే పట్టుదలతో ఉన్నాడు. విజువల్స్, కామెడీ, సాంగ్స్‌తో కలిపి ఓ ఫుల్ ఎంటర్‌టైనర్‌గా మలిచే ప్రయత్నం చేస్తున్నారు. మొత్తానికి, 'ది రాజాసాబ్' మొదటి సమయంలో అంచనాలు తక్కువగా ఉన్నా.. ఇప్పుడు మాత్రం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న మూవీగా మారిపోయింది. ప్రస్తుతం జరుగుతున్న షూటింగ్, కొత్త పాట వివరాలు సినిమాపై క్యూరియాసిటీని పెంచుతున్నాయి. ఒకవేళ ఈ సినిమా హిట్ అయితే.. సీక్వెల్ కూడా లైన్ లోకి వస్తుందని ముందే ఓ హింట్ అయితే ఇచ్చారు.



# బంగారు వర్ణంలో మెరుస్తున్న జాన్వీ

అతిలోక సుందరి శ్రీదేవి నట వారసురాలుగా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన జాన్వీ కపూర్ చాలా తక్కువ సమయంలోనే తనకంటూ ప్రత్యేక గుర్తింపును దక్కించుకుంది. తల్లి పేరు, తండ్రి బ్రాండ్ ఇమేజ్‌ను వినియోగించుకోకుండానే సినిమా ఆఫర్లు దక్కించుకునే స్థాయికి ఎదిగింది. బాలీవుడ్‌లో ఈమె చేసిన మొదటి సినిమా నుంచి మొన్న వచ్చిన హెూమ్బౌండ్ సినిమా వరకు నిరాశనే మిగిల్చాయి. కొన్ని సినిమాలు నటిగా గుర్తింపు తెచ్చి పెట్టినప్పటికీ ఏ ఒక్క సినిమా కమర్షియల్‌గా బ్లాక్ బస్టర్ విజయాలను సొంతం చేసుకోలేక పోయాయి. దాంతో ఈ అమ్మడు బాలీవుడ్ నుంచి టాలీవుడ్‌కి ఎంట్రీ ఇచ్చింది. తెలుగులో ఈమె చేసిన దేవర సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. దేవర విజయంతో టాలీవుడ్‌లో వరుస ఆఫర్లను ఈ అమ్మడు సొంతం చేసుకుంటుంది. ఇప్పటికే రామ్ చరణ్ తో కలిసి బుచ్చిబాబు దర్శకత్వంలో రూపొందుతున్న భారీ బడ్జెట్ మూవీలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. మరో తెలుగు సినిమాకు కమిట్ అయిన జాన్వీ వచ్చే ఏడాదిలో ఆ సినిమా షూటింగ్‌లో పాల్గొనే అవకాశాలు ఉన్నాయి. తెలుగులో వరుస ఆఫర్లు వస్తున్నా ఆచితూచి సినిమాలను ఎంపిక చేసుకుంటున్న జాన్వీ కపూర్ బాలీవుడ్‌లో మాత్రం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో సందడి చేసేందుకు గాను రెడీ అవుతోంది. త్వరలో జాన్వీ కపూర్ 'సన్నీ సంస్కారీ కి తులసి కుమారి' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఆ సినిమాలో తులసి కుమారి పాత్రలో జాన్వీ కపూర్ కనిపించబోతుంది. ఇప్పటికే విడుదల కావాల్సిన ఈ సినిమా వాయిదాల మీద వాయిదాలు పడుతూ వస్తోంది. మొన్నటి వరకు సెప్టెంబర్‌లో ఈ సినిమాను విడుదల చేస్తామంటూ చెబుతూ వచ్చిన మేకర్స్ ఇప్పుడు కొత్త డేట్‌ను అక్టోబర్‌కి మార్చారు. అక్టోబర్ 2, 2025న ఈ సినిమాను విడుదల చేయబోతున్నట్లుగా అధికారికంగా ప్రకటన వచ్చింది. కొత్త విడుదల తేదీని ప్రకటించేందుకు గాను మేకర్స్ జాన్వీ కపూర్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఆ పోస్టర్‌లో తులసి కుమారిగా జాన్వీ కపూర్‌ను చూడవచ్చు. చీర కట్టులో జాన్వీ కపూర్ నడుము అందం చూపిస్తూ కవ్విస్తుంది. బంగారు వర్ణపు బ్యాగ్ గ్రౌండ్‌తో పాటు, అదే కలర్ చీర, బ్లౌజ్ ధరించిన జాన్వీ కపూర్ చూపు తిప్పనివ్వడం లేదు.




# 18న ఫస్ట్ సింగిల్

ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని 'ఆంధ్ర కింగ్ తాలూకాలో రిఫ్రెషింగ్ అవతార్‌లో కనిపించనున్నాడు. ఇందులో అతను సినిమా అభిమానిగా అలరించనున్నాడు. మహేష్ బాబు పి దర్శకత్వంలో ప్రతిష్టాత్మక మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రొడక్షన్ చివరి దశలో ఉంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో కీలకమైన నెల రోజుల షెడ్యూల్ జరుగుతోంది. వివేక్,- మెర్విన్ ద్వయం స్వరపరిచిన మ్యూజిక్ ఆల్బమ్ నుంచి ఫస్ట్ సింగిల్ జూలై 18న విడుదలవుతుంది. ట్రాక్ కోసం ప్రమోషనల్ పోస్టర్‌లో రామ్ ఉత్సాహంగా తెరచాపతో నాటు పడవపై ప్రయాణిస్తున్నట్లు కనిపించడం ఆకట్టుకుంది. ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తుండగా, కన్నడ సూపర్ స్టార్ ఉపేంద్ర కీలక పాత్ర పోషిస్తున్నారు.



# మంచి సందేశాన్నిచ్చే చిత్రం

తూలికా తనిష్క్ క్రియేషన్స్ బ్యానర్‌పై అభ్యుదయ దర్శకుడు బాబ్జీ దర్శకత్వంలో బెల్లి జనార్ధన్ నిర్మాతగా ఈ నెల 18న ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం 'పోలీస్ వారి హెచ్చరిక'.( ఈ చిత్ర తొలి టికెట్ లాంచ్ చేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నిర్మాత బెల్లి జనార్ధన్ మాట్లాడుతూ మంచి కంటెంట్ ఉన్న ఈ సినిమాను ప్రేక్షకులు ఆదరిస్తారని (%ఋబసఱవవఅెవ శ్రీశీజవ టఱఅశ్రీఎ%)కోరుకుంటున్నానని తెలిపారు. దర్శకుడు బాబ్జి మాట్లాడుతూ "పోలీస్ వారి హెచ్చరిక చిత్రం ఇతర సినిమాల కంటే కాస్త భిన్నంగా ఉండబోతుంది. ఈ సినిమాలో నెగటివ్ క్యారెక్టర్ల మధ్య మంచి సన్నివేశాలు ఉండబోతున్నాయి. వారి మధ్య ప్రేమ, పాటలు ఉండబోతున్నాయి. ఒక మంచి సందేశాన్ని ఈ చి త్రంతో ప్రేక్షకులకు తెలుపబోతున్నాము"అని అన్నారు. ఈ కార్యక్రమంలో మట్టి కవి బెల్లి యాదయ్య, సన్నీ అఖిల్, జయ వాహిని పాల్గొన్నారు.

